పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 133 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 14-8-2026 పేజీలు 12 వేల 5/-

వాళ్లు అఘోరా పూజలు చేసినా..

దేవుడు మా దిక్కే!

ఎల్‌నినో వచ్చినా రాష్ట్రంలో ఎల్లంపల్లి నిండింది

సమస్య లేకుండా దేవుడు వానలు కురిపించాడు

డబుల్ బెడ్రూమ్ ఇస్తామంటూ ఊరించారు.. కానీ ఇవ్వలేదు

మేం ఇప్పుడు కోట్ల విలువజేసే భూముల్లో ఇళ్లు కడుతున్నాం

ఎక్కడ పనిచేసే వాళ్లకి అక్కడే ఇంటిని కట్టి ఇస్తున్నాం

అబద్ధాల సంఘాలు పెట్టుకుని కొందరి ప్రచారం

ఆందోళన చెందొద్దు.. 22ప సమస్యలను పరిష్కరిస్తాం

ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్



హైదరాబాద్ సిటీ, ఆగస్టు 13 మీడియా టుడే

"ఎల్‌నినో వచ్చింది.. మొత్తం ఎక్కడికక్కడ ఎండిపోతుందని అన్నారు. కానీ, ఎల్‌నినో వచ్చిన సమయంలోనే ఎల్లంపల్లి నిండింది. హైదరాబాద్‌కి తాగునీటి సమస్య లేకుండా దేవుడే వానలు కురిపించాడు. కొంతమంది మాత్రం కర్ణాటక, తమిళనాడు పోయి 'కరువు రావాలె.. జనాలు చచ్చిపోవాలే.. ఈ ప్రభుత్వం బద్నాం కావాలి' అని అఘోరా పూజలు చేశారు. అట్లాంటి దుర్మార్గులు ఎంత ఘోరంగా అఘోరా పూజలు చేసినా దేవుడు వాళ్ల దిక్కు లేదు. దేవుడు మన దిక్కే ఉన్నాడు. ఎందుకంటే మన సంకల్పం మంచిది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తాను గొప్ప తెలివి కల వాడినని, పెద్ద పెద్ద చదువులు చదువుకున్నానని చెప్పనని, కానీ, పది మందికి మేలు చేయాలన్న ఆలోచన తనకు ఉందని చెప్పారు. తనను దేవుడు కాపాడడానికి అది ఒక్కటే చాలునని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి మంత్రులు పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి, శ్రీధర్‌బాబుతో కలిసి గురువారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. "అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని చందంగా కేసీఆర్ పరిస్థితి ఉంది. "పదేళ్లు అధికారంలో ఉండి పక్క రాష్ట్రాలకు పోయి చేతబడి చేస్తారా? ఆ చేతబడి తిరగబడితే ఏమైతదో తెలుసు. బుద్ధి సక్కగా లేకపోతే చేతబడి కూడా తిరగబడతది. ఫార్మ్ హౌస్‌లో నుంచి బయటికి వెళ్లకుండా అయితది.తిరగబడి మిమ్మల్నే అష్ట దిగ్బంధం చేస్తది" అని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రిని టీవీలో తప్ప ఎప్పుడైనా నేరుగా చూశారా అని ప్రశ్నించారు. తాను మీ మధ్యనే తిరుగుతున్నానని చెప్పారు. మంచి మనసుతో మంచి ఆలోచనతో వచ్చానని, అభివృద్ధిలో తనకు రాజకీయాలు లేవని తెలిపారు. అందరూ సహకరిస్తే అద్భుతమైన తెలంగాణ, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఒడిదుడుకులను అధిగమించి.. ఆర్థికంగా నిలదొక్కుకొని.. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి తనకు శక్తిని, ఆశీర్వాదాన్ని ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, మిత్తి కడుతూనే ఇన్ని మంచి పనులు చేస్తున్నానని తెలిపారు. "వయసు, ఓపిక ఉంది. మీ కోసం పని చేయాలన్న సంకల్పం ఉంది. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి రోజుకు 12-18 గంటలు పనిచేసే శక్తి దేవుడు ఇచ్చాడు. గతంలో ఉన్న పథకాలు కొనసాగిస్తూ అదనంగా సంక్షేమాన్ని అందిస్తున్నాం" అని వివరించారు.

ఆలింగనాలే మోదీ
విదేశాంగ విధానం

'రచనాత్మక్ కాంగ్రెస్ సదస్సు'లో రాహుల్

కాంగ్రెస్ నేత దీక్షిత్‌ను ఆలింగనం చేసుకుని .. మోదీ తీరు ఇలా ఉంటుందని ఎద్దేవా

రాహుల్ వ్యాఖ్యలు నీచంగా ఉన్నాయని మండిపడిన బీజేపీ నేతలు

దేశ రాజకీయాలకే తలవంపు: సంజయ్



న్యూఢిల్లీ, ఆగస్టు 13: మీడియా టుడే

వివిధ దేశాల అధినేతలతో ప్రధాని మోదీ ఆలింగనాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఎద్దేవా చేశారు. రచనాత్మక్ కాంగ్రెస్ జాతీయ సదస్సు వేదికపై కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను పిలిచి మరీ గట్టిగా ఆలింగనం చేసుకున్న రాహుల్.. ఇలా ఆలింగనం చేసుకోవడమే మోదీ విదేశాంగ విధానమని మండిపడ్డారు. 'ఆయనకు ఇలాంటి ఆలోచన ఎలా వచ్చిందో తెలియదు. జనాల బుర్రలోకి వింత ఆలోచనలు వస్తుంటాయి. దీన్నే ఆయన విదేశాంగ విధానమని అనుకుంటుంటారు' అని మోదీపై విమర్శలు గుప్పించిన రాహుల్.. ఆపై దీక్షిత్ వద్దకు వడివడిగా వెళ్లి గట్టిగా ఆలింగనం చేసుకున్నారు. 'నన్ను మెలోనీ అనుకుని ఆలింగనం చేసుకోలేదు కదా?' అని దీక్షిత్ వ్యంగ్యంగా అడగ్గా 'నేనింకా ఆ స్థాయికి చేరుకోలేదు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. దీంతో సమావేశం మందిరం సభికుల చప్పట్లు, నవ్వులతో ప్రతిధ్వనించింది. ఢిల్లీలో గురువారం జరిగిన ఈ సదస్సులో రాహుల్ బీజేపీ, ఆరెసటసలపై విరుచుకుపడ్డారు. అవి జోకర్ల సమూహమని, వారికి భారతదేశ చరిత్ర, సంస్కృతి, ప్రస్తుత వాస్తవ పరిస్థితుల గురించి అవగాహన లేదని విమర్శించారు. బీజేపీ-ఆర్ఎసఎస్ రాజకీయ సిద్ధాంతం ఏమిటంటే.. తమకు, మరికొంతమందికి ప్రయోజనం చేకూర్చే ఒక వ్యవస్థను దేశంపై రుద్దడమేనన్నారు. కాంగ్రెస్ మాత్రం దేశాన్ని తన భావాలను వ్యక్తీకరించేందుకు అనుమతించాలని కోరుకుంటోందని చెప్పారు. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు తమ భావాలను చెప్పాలనుకున్నారని, ప్రభుత్వం దానికి అంగీకరించలేదన్నారు.

యుద్ధనౌకపై నుంచి దూకి
ఆత్మహత్యాయత్నం!

8నెలలుగా విధుల్లో ఉండటం, ఆహారం, నీటి కొరతతో

సైనికుల నైరాశ్యం.. అమెరికా పత్రికల్లో కథనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13: మీడియా టుడే



ఇరాన్‌పై యుద్ధం కోసం అరేబియా సముద్రంలో మోహరించి ఉన్న యూఎ?సఎస్ అబ్రహం లింకన్ యుద్ధనౌకకు సంబంధించి మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. సుమారు ఎనిమిది నెలలుగా యుద్ధనౌకపై విధుల్లో ఉన్న సైనికులు నైరాశ్యంలో కూరుకుపోతున్నారని, ఈ క్రమంలో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారని వార్తలు వస్తున్నాయి. ఆహారం, నీటి కొరత, మరుగుదొడ్లు సరిగా లేకపోవడం, ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో, ఎప్పుడు ఇళ్లకు తిరిగివెళతామోననే ఆందోళనతో సైనికులు కుంగిపోతున్నారు. ఈ మేరకు అబ్రహం లింకన్ యుద్ధనౌకలో విధుల్లో ఉన్న సైనికుల కుటుంబాలను ఉటంకిస్తూ.. అమెరికాకు చెందిన మిలిటరీ టైమ్స్, ది క్రెడిల్, మరికొన్ని పత్రికలు కథనాలు ప్రచురించాయి. ఆత్మహత్యాయత్నం చేసిన సైనికులకు సంబంధించి వారి కుటుంబాలకు నౌకాదళం అంబుడ్స్‌మెన్ నుంచి సమాచారం అందిందని, ఆరుగురు ఆత్మహత్యాయత్నం చేసినట్టు తెలిసిందని పేర్కొన్నాయి.

రాజధానికి తొలి మెట్టు!..

ఇక అమరావతికి తిరుగు లేదు: సీఎం చంద్రబాబు

సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణంతో రాజధాని సాకారానికి శ్రీకారం

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్‌కిది తొలి విజయం

2028లో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం

గ్రాఫిక్స్ అన్నారు.. మూడు ముక్కలాట ఆడారు

రైతులు, సింగపూర్ ప్రతినిధులకూ వేధింపులు

అన్నింటినీ అధిగమించాం.. రాచబాట వేశాం

రాజధాని కోసం రైతులది త్యాగం కాదు.. స్ఫూర్తి

స్టీల్ బ్రిడ్జీలు, సీడ్ యాక్సెస్ రోడ్డు, ప్రతినిధుల క్వార్టర్స్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి



అమరావతి, ఆగస్టు 13: మీడియా టుడే

రాష్ట్రాభివృద్ధిలో, అమరావతి నిర్మాణంలో సీడ్ యాక్సెస్ రోడ్డు మొదటి మెట్టు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉండవల్లి వద్ద అమరావతిని విజయవాడ-మంగళగిరి-గుంటూరులతో అనుసంధానించే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని సీఎం ప్రారంభించారు. ఈ రహదారిని కలుపుతూ బకింగ్‌హామ్ కాలువపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిలను కూడా ఆయన ప్రారంభించారు. దీనికి సూచికగా ఉండవల్లి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రులు పి.నారాయణ, నాదెండ్ల మనోహర్‌లతో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. స్వర్ణాంధ్ర విజన్‌కు లభించిన తొలి విజయంగా ఈ ఘట్టాన్ని అభివర్ణించారు. తెలుగుజాతి గర్వపడేలా ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం చేపట్టామని, దీనికోసం అప్పట్లో 15 రోజులు అమెరికాలో గడిపానని గుర్తుచేశారు. తనపై నమ్మకంతో సింగపూర్... అమరావతి బృహత్ ప్రణాళికను ఉచితంగా ఇచ్చిందన్నారు. "గత పాలకులు ప్రజలతోపాటు సింగపూర్ ప్రతినిధులను కూడా వేధింపులకు గురిచేశారు. ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు ప్రత్యేకంగా ఉండాలని ప్రముఖ ఆర్కిటెక్టులతో డిజైన్లు చేయిస్తే.. వాటిని గ్రాఫిక్స్ అంటూ ఎగతాళి చేశారు. ఆ గ్రాఫిక్స్ నిజమవుతుంటే ఎగతాళి చేసిన వాళ్లంతా తలలు దించుకునే పరిస్థితికి వచ్చారు" అని అన్నారు. రాజధాని కోసం 40 వేల ఎకరాలు కావాలన్న వ్యక్తి (జగన్‌ను ఉద్దేశించి).. తర్వాత 3రాజధానులంటూ మాట మార్చేశారని మండిపడ్డారు. "మూడు ముక్కలాటకు వ్యతిరేకంగా 2019-24 మధ్య రైతులు చేసిన ఉద్యమాన్ని చరిత్ర మరిచిపోదు. అమరావతితో పాటు రాష్ట్రమంతా అభివృద్ధి కావాలన్నదే నా ఆకాంక్ష. అమరావతిని ఆహ్లాదకర నగరంగా తీర్చిదిద్దుతున్నాం" అని తెలిపారు. ఇంకా ఏమన్నారంటే..

ఐదు కాన్సెప్టులతో రాజధాని....

"అమరావతి రాజధానికి రాజమార్గం అందుబాటులోకి రావడం నగర నిర్మాణ ఘట్టంలో తొలి అడుగు. మూడో దశలో ఇది తాడేపల్లి వద్ద జాతీయ రహదారికి కనెక్టు అవుతుంది. అమరావతి పూర్తి కాలుష్య రహిత నగరంగా మారుతుంది. డీప్‌టెక్ క్యాపిటల్‌గా తయారుచేస్తున్నాం. నో పోల్స్, బ్లూ, గ్రీన్, గ్రీన్ ఎనర్జీ, క్వాంటం, డీప్‌టెక్ లాంటి ఐదు కాన్సెప్టులతో నిర్మాణం జరుగుతోంది. ఏఐ, క్వాంటం కంప్యూటర్ వ్యాలీగా అమరావతి మారుతోంది. టాప్ 5 నగరాల్లో ఒకటిగా తయారవుతుంది. అమరావతి, మంగళగిరి-తాడేపల్లి, గుంటూరు, విజయవాడ కార్పొరేషన్లు రాజధాని పరిధిలో ఉంటాయి. 190 కిమీ అవుటర్, 96 కిమీ ఇన్నర్ రింగురోడ్డు మంజూరుచేసిన కేంద్రానికి ధన్యవాదాలు. 2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ఇక అమరావతిని ఎవరూ ఆపలేరు. రాజధానిలో నిర్మిస్తున్న రోడ్డును అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించారు.

ఝార్ఖండ్ అసెంబ్లీ ముట్టడి..300మందిపై కేసు!

రాంచీ, ఆగస్టు 13: మీడియా టుడే




ఝార్ఖండ్ ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో జరిగిన అవకతవకలపై.. రాంచీలో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన ఘటనలో దాదాపు 300మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆగస్టు 10న నిరుద్యోగ అభ్యర్థులు చేపట్టిన ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో ఈ చర్యలు చేపట్టారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించడం, పోలీసులపై దాడి, ప్రభుత్వ ఆస్తుల్ని ధ్వంసం చేయడం వంటి అభియోగాల కింద కేసు నమోదు చేశారు. అసెంబ్లీ వద్ద విధులు నిర్వర్తించిన మెజిస్ట్రేట్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. హింసకు పాల్పడిన వారిని గుర్తించేందుకు వీడియో క్లిప్పింగులు, సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

రష్యాలోని కీలక రిఫైనరీపై ఉక్రెయిన్ దాడి

కీవ్, ఆగస్టు 13:

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరింత ఉద్రిక్తతలకు దారితీస్తోంది. రష్యా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న చమురు రంగాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఉక్రెయిన్ సైన్యం తన దాడులను తీవ్రతరం చేసింది. ఇందులో భాగంగా, సరిహద్దుకు సుమారు 1,300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక ప్రధాన రిఫైనరీపై గురువారం ఉక్రెయిన్ డ్రోన్‌లు విరుచుకుపడ్డాయి. 'గాజ్‌ప్రోమ్ నెఫ్తెఖిమ్ సాలావత్' చమురు శుద్ధి, పెట్రోకెమికల్ సముదాయంపై డ్రోన్లతో దాడులు చేశామని ఉక్రెయిన్ సైన్యం టెలిగ్రామ్ వేదికగా వెల్లడించింది. మాస్కో చమురు పరిశ్రమను దెబ్బతీయడమే లక్ష్యంగా కీవ్ మూడు రోజుల్లో చేపట్టిన నాలుగో దాడి ఇది. మరోవైపు రష్యా కూడా ఉక్రెయిన్‌పై బాలిస్టిక్ క్షిపణులు, జెట్ డ్రోన్లు, గైడ్ బాంబులతో విరుచుకుపడుతోంది. బుధవారం నుంచి గురువారం రాత్రి వరకు ఉక్రెయిన్ వ్యాప్తంగా 133 డ్రోన్లతో జరిపిన దాడుల్లో నలుగురు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు.



ఆగి ఉన్న బస్సును ఢీకొన్న కంటైనర్ లారీ

ఇద్దరు మహిళల దుర్మరణం.. మరో ఇద్దరికి గాయాలు

నిజామాబాద్ జిల్లా గోవింద్‌పేట్‌లో ప్రమాదం

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 13 మీడియా టుడే



ఆగి ఉన్న బస్సును కంటైనర్ లారీ ఢీ కొట్టడంతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ శివారులోని 44వ నంబర్ జాతీయ రహదారిపై గురువారం ఈ ప్రమాదం జరిగింది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వట్ గ్రామానికి చెందిన 69 మంది కలిసి గురువారం ఉదయం రెండు బస్సుల్లో హైదరాబాద్‌కు బయల్దేరారు. నిజామాబాద్ జిల్లాలోని గోవింద్‌పేట్ శివారులో ఒక బస్సు టైర్ పేలిపోవడంతో రోడ్డుపైనే నిలిపివేశారు. టైర్‌ను మార్చే సమయంలో అందులోని ప్రయాణికులు కిందికి దిగి డివైడర్‌పై కూర్చున్నారు. ఇంతలో గుజరాత్‌కు చెందిన కంటైనర్ వెనుక నుంచి అతివేగంగా బస్సును ఢీకొట్టింది. దీంతో డివైడర్‌పై కూర్చున్న ప్రయాణికులపైకి బస్సు దూసుకెళ్లింది. దీంతో తిర్మన్‌వార్ మాధవి(47), నెమ్మన్వార్ సుజాత(54) అక్కడిక్కడే మృతి చెందగా... సునీత, మనీషాకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సీపీ సాయిచైతన్య, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై దాడి

నాందేడ్, ఆగస్టు 13 : మీడియా టుడే



శిరోమణి అకాలీదళ్ పార్టీ అధ్యక్షుడు, పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై దాడి జరిగింది. మహారాష్ట్ర, నాందేడ్‌లోని మాతాసాహెబ్ గురుద్వారా వద్ద గురువారం మధ్యాహ్నం ఓ వ్యక్తి బాదల్‌పై కత్తి/బాకుతో దాడి చేశాడు. ఈ ఘటనలో బాదల్ కుడి చేతికి గాయమైంది. మహారాష్ట్ర పర్యటనలో ఉన్న బాదల్, తన భార్య, ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్‌తో కలిసి నాందేడ్‌లోని మాతా సాహెబ్ గురుద్వారాను సందర్శించారు. అయితే, జడ్ ప్లస్ కేటగిరీ భద్రతలో ఉన్న బాదల్ గురుద్వారా మెట్లు దిగుతుండగా.. సిక్కు సమాజంలో యోధుల వర్గమైన 'నిహంగ్ సిక్కు' వేషధారణలో ఉన్న ఓ వ్యక్తి దాడి చేశాడు. గమనించిన భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాడిని అడ్డుకున్నారు. కానీ, బాదల్ కుడి చేతికి కత్తిపోటు గాయమైంది. దాడిని అడ్డుకునేందుకు యత్నించే క్రమంలో బాదల్ భద్రతా సిబ్బందిలోని ఓ పోలీసు ?త కూడా గాయపడ్డారు. గాయపడిన బాదల్‌ను నాందేడ్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. బాదల్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని, ఆయన కుడి చేతికి గాయమైన చోట మూడు కుట్లు పడ్డాయని పోలీసులు వెల్లడించారు. ఇక, దాడికి పాల్పడిన నిహంగ్ సిక్కును పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఆ నిహంగ్ సిక్కును పుణెకు చెందిన జస్పాల్ సింగ్ అనే న్యాయవాదిగా గుర్తించారు. జస్పాల్ సింగ్ కొన్నేళ్ల క్రితమే నిహంగ్ సిక్కుగా మారినట్టు తెలిసింది. అయితే, సదరు నిహంగ్ సిక్కు.. బాదల్‌పై దాడి ఎందుకు చేశాడనేది తెలియాల్సి ఉంది. బాదల్‌పై 2024 డిసెంబరులోనూ ఓ సారి హత్యాయత్నం జరిగింది. అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయం వెలుపల ఓ వ్యక్తి బాదల్‌పై కాల్పులు జరిపాడు. కానీ బుల్లెట్ గురి తప్పడంతో బాదల్ తప్పించుకున్నారు. కాగా, గురువారం నాటి ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆందోళన వ్యక్తం చేశారు. బాదల్ సతీమణి, ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారని, బాదల్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. హర్ సిమ్రత్ కౌర్ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ హోదాలో ఉన్నారు. ఇక, బాదల్‌పై దాడి ఘటనపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. అంతేకాక, బాదల్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

ఆగస్టు 14న బ్లాక్ డే పాటించాలని బలూచిస్తాన్

గణతంత్రం బలూచ్ జాతిని కోరుతోంది


The Republic of Balochistan

The Republic of Balochistan asks Baloch nation to OBSERVE BLACK DAY ON 14 AUGUST

13 August, 2026

The Republic of Balochistan would like to convey a special message to the six crore people of Balochistan around the world. Pakistan and Balochistan are two separate countries. Balochistan has a history spanning nine thousand years and possesses its own distinct identity, history, language, culture, geography, and existence. It does not depend on Pakistan's fabricated, false, and concocted narrative for its identity or legitimacy.

Pakistan was not liberated; rather, it was created by Britain through the partition of India as a buffer zone. Pakistan is not a country in the true sense, but a project created by Western powers, which they have, at different times, used as a hired instrument to serve their interests and fulfill their needs. The deployment of the Pakistani army to Jordan for the killing of Palestinians, the decision of Pakistan's former Army Chief, General Raheel Sharif, to offer his services for hire in Saudi Arabia after retirement, and now the deployment of thousands of Pakistani soldiers to Saudi Arabia for salaries demonstrate that Pakistan is not present in this region for peace, but as a war profiteer amid the conflicts, wars, and instability continuing across the region.

Pakistan does not want peace to prevail in the region, the region to prosper, or brotherhood and peace to exist among people of all religions. Pakistan has used Balochistan's geography, sea, and resources to promote instability in the region.

On 14 August, the six crore people of Balochistan, as well as the Baloch population living outside Balochistan, will observe a Black Day. They will hoist black flags at their homes and educational institutions and wear black armbands to express their disassociation from Pakistan. Wherever the Pakistani flag is seen in Balochistan, it will be taken down and discarded because Balochistan is an independent and sovereign country, and there is no legal or moral justification for the flag of another country to be displayed in our country.

The Pakistani military is attempting to celebrate 14 August under the shadow of guns, but it also knows that the people of Balochistan regard Pakistan as an occupying country and its military as the killers of the Baloch. Just two days ago, Pakistan's terrorist military and air force attacked the Surab Gadar Gondori area, killing nearly thirty innocent Baloch, a large number of whom were women and children, while dozens of others were injured. For such an anti-human Pakistan to celebrate its independence day is also contrary to Baloch culture, history, and codes of conduct.

THE REPUBLIC OF BALOCHISTAN

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 13:

ప్రపం చవ్యాప్తంగా ఉన్న ఆరు కోట్ల మంది బలూచిస్తాన్ ప్రజలకు బలూచిస్తాన్ గణతం త్రం ఒక ప్రత్యేక సందేశాన్ని తెలియ జేయాల నుకుం టోంది. పాకిస్తాన్ మరియు బలూచిస్తాన్ రెండు వేర్వేరు దేశాలు. బలూచిస్తాన్‌కు తొమ్మిది వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది మరియు దానికి దాని స్వంత ప్రత్యేక గుర్తింపు, చరిత్ర, భాష, సంస్కృతి, భౌగోళిక స్వరూపం మరియు ఉనికి ఉన్నాయి. దాని గుర్తింపు లేదా చట్టబద్ధత కోసం అది పాకిస్తాన్ యొక్క కల్పిత, అసత్య మరియు అబద్ధపు కథనంపై ఆధారపడదు.పాకిస్తాన్‌కు విముక్తి లభించలేదు,దానికి బదులుగా, భారతదేశ విభజన ద్వారా బ్రిటన్ దానిని ఒక బఫర్ జోన్‌గా సృష్టించింది. పాకిస్తాన్ నిజమైన అర్థంలో ఒక దేశం కాదు, కానీ పాశ్చాత్య శక్తులు సృష్టించిన ఒక ప్రాజెక్ట్. వారు దానిని వివిధ సమయాల్లో తమ ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి మరియు తమ అవసరాలను తీర్చుకోవడానికి ఒక అద్దె సాధనంగా ఉపయోగిం చుకున్నారు. పాలస్తీనియన్లను చంపడానికి జోర్డాన్‌కు పాకిస్తానీ సైన్యాన్ని పంపడం, పదవీ విరమణ తర్వాత సౌదీ అరేబియాలో కూలికి సేవలు అందించడానికి పాకిస్తాన్ మాజీ సైన్యాధిపతి జనరల్ రహీల్ షరీఫ్ తీసుకున్న నిర్ణయం, మరియు ఇప్పుడు జీతాల కోసం వేలాది మంది పాకిస్తానీ సైనికులను సౌదీ అరేబియాకు పంపడం వంటివి, ఈ ప్రాంతమంతటా కొనసాగుతున్న సంఘర్షణలు, యుద్ధాలు మరియు అస్థిరతల మధ్య పాకిస్తాన్ శాంతి కోసం కాకుండా, యుద్ధ లాభార్జకురాలిగా ఉందని స్పష్టం చేస్తున్నాయి.ఈ ప్రాంతంలో శాంతి నెలకొనాలని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, లేదా అన్ని మతాల ప్రజల మధ్య సౌభ్రాతృత్వం మరియు శాంతి నెలకొనాలని పాకిస్తాన్ కోరుకోవడం లేదు. ఈ ప్రాంతంలో అస్థిరతను ప్రోత్సహించడానికి పాకిస్తాన్ బలూచిస్తాన్ యొక్క భౌగోళిక, సముద్ర మరియు వనరులను ఉపయోగించుకుంది.ఆగస్టు 14న, బలూచిస్తాన్‌లోని ఆరు కోట్ల మంది ప్రజలు, అలాగే బలూచిస్తాన్ వెలుపల నివసిస్తున్న బలూచ్ జనాభా బ్లాక్ డే గా పాటిస్తారు. వారు పాకిస్తాన్‌తో తమ విభేదాన్ని వ్యక్తం చేయడానికి తమ ఇళ్ల వద్ద, విద్యా సంస్థల వద్ద నల్ల జెండాలను ఎగురవేసి, నల్ల కంకణాలను ధరిస్తారు. బలూచిస్తాన్‌లో పాకిస్తాన్ జెండా ఎక్కడ కనిపించినా, దానిని దించి పారవేస్తారు. ఎందుకంటే బలూచిస్తాన్ ఒక స్వతంత్ర, సార్వభౌమ దేశం. మా దేశంలో మరో దేశపు జెండాను ప్రదర్శించడానికి చట్టపరంగా గానీ, నైతికంగా గానీ ఎటువంటి సమర్థన లేదు.పాకిస్తాన్ సైన్యం తుపాకుల నీడలో ఆగస్టు 14వ తేదీని జరుపుకోవడానికి ప్రయత్నిస్తోంది. కానీ, బలూచిస్తాన్ ప్రజలు పాకిస్తాన్‌ను ఒక ఆక్రమణ దేశంగా, దాని సైన్యాన్ని బలూచ్ ప్రజల హంతకులుగా భావిస్తారని దానికి కూడా తెలుసు. కేవలం రెండు రోజుల క్రితం, పాకిస్తాన్ యొక్క ఉగ్రవాద సైన్యం మరియు వైమానిక దళం సురబ్ గదర్ గోండన్ ప్రాంతంపై దాడి చేశాయి. ఈ దాడిలో, అధిక సంఖ్యలో మహిళలు మరియు పిల్లలతో సహా దాదాపు ముప్పై మంది అమాయక బలూచ్ ప్రజలు హతమయ్యారు, మరియు డజన్ల కొద్దీ ఇతరులు గాయపడ్డారు. ఇటువంటి బలూచ్ వ్యతిరేక పాకిస్తాన్ తన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం బలూచ్ సంస్కృతి, చరిత్ర మరియు ప్రవర్తనా నియమావళికి కూడా విరుద్ధం.

బాలాపూర్‌లో ఘనంగా మహా తిరంగా ర్యాలీ

దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు

ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి: అందెల శ్రీరాములు

బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్), ఆగస్టు 13 న్యూస్, మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బాలాపూర్ డివిజన్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బాలాపూర్ డివిజన్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో, నవతరంగ్ జూనియర్ కళాశాల సహకారంతో మహా తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు మహా తిరంగా ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు, యువత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతుల్లో మువ్వన్నెల జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో బాలాపూర్ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి భారతీయుడిలో దేశభక్తి, జాతీయ ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే శక్తివంతమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, మాజీ అధ్యక్షుడు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, చందావత్ రజిత శ్రీనివాస్ నాయక్, మంగపతి నాయక్, కళ్లెం మురళీధర్ రెడ్డి, యాదిరెడ్డి, క్యారగారి అరవింద్,



బీజేవైఎం నాయకులు చైతన్య, వరికుప్పల కిరణ్ రాజ్, నవారు రోహిత్ రెడ్డి, గడ్డం మధు, వినయ్, వరికుప్పల నరసింహా, కొంతం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన సునంద రైస్ మిల్లు 22 కోట్ల కుంభకోణం

- లైసెన్స్ రద్దు చేసి, శాశ్వతంగా తొలగించాలి ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి



మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 13:

గరిడేపల్లి లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సునంద రైస్ మిల్లు ముందు ప్రజలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమంచేపట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ,గరిడేపల్లి మండల కేంద్రం, అంబేద్కర్ నగర్ లోని సునంద రైస్ ఇండస్ట్రీస్"లిఅవకతవకలు జరుగుతున్నాయని, ఎలాంటి రూల్స్ పాటించడం లేదని గతంలోనే అనేకసార్లు మేము కలెక్టర్ కి,సివిల్ సప్లై ఆఫీస్ కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి ఎమ్మార్వో కి, ఎంపీడీఓ మరియు గ్రామ పంచాయతీకి, గ్రామ సభ వేదికగా కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. మేము చెప్పినదే అక్షరాలా నిజమైంది. అటు ప్రజా ఆరోగ్యాన్ని, ప్రాణాలు పోగుడుతూనే మిల్లు ప్రభుత్వాన్ని కూడా మోసం చేసిందిమిల్లులో 8000 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం మాయమై రూ. 22 కోట్లప్రజాధనం కొల్లగొట్టిన విషయం ఇటీవల విజిలెన్స్ మరియు సివిల్ సప్లైస్ అధికారుల దాడిలో వెలుగు చూసింది. ఈ ఘటనకు సంబంధించి మిల్లు భాగస్వాములు మరియు అకౌంటెంట్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన పత్రికా మిత్రులకు మరియు నిజాయితీగా విధులు నిర్వర్తించిన ప్రభుత్వ ఉద్యోగులకుగ్రామ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అనంతరం వారు ప్రధాన డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచుతూ, లైసెన్స్ రద్దు: ఇంత పెద్ద మోసం చేసిన సునంద రైస్ మిల్లు లైసెన్స్ ను వెంటనే రద్దు చేసి, ఆ ప్రాంతం నుండి శాశ్వతంగా తొలగించాలి. భవిష్యత్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్ళీ అనుమతి ఇవ్వకూడదు. 2. రికవరీ:ప్రభుత్వానికి జరిగిన 22 కోట్ల నష్టాన్ని బాధ్యుల నుండి 7 రోజుల్లో రికవరీ చేయాలి. 3. ప్రజల ప్రాణాలు: నాణ్యత లేని, తప్పుడు బియ్యంతో ప్రజల ఆరోగ్యం మరియు ప్రాణాలతో చెలగాటమాడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బ్లాక్ లిస్ట్: సదరు మిల్లును మరియు భాగస్వాములను ప్రభుత్వ టెండర్ల నుండి శాశ్వతంగా బ్లాక్ లిస్ట్ చేయాలి.హెచ్చరిక: ప్రభుత్వం ఏ కారణం చేతనైనా మళ్ళీ ఈ మిల్లుకు అనుమతి ఇస్తే, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని ప్రభుత్వానికి ముందస్తుగా తెలియపరుస్తున్నాము.కాబట్టి వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్ట వెంకటేష్, ఆలంపల్లి శేఖర్, బచ్చలకూరి నాగార్జున, కొత్తపల్లి పవన్, మాతంగి రాములు, కొత్తపల్లి మైసయ్య, మాచర్ల సైదులు, పిట్ట శ్రీను,పిట్ట నాగరాజు,పిట్ట నాగార్జున,మచ్చ యల్లయ్య, నెమలి వెంకట రాములు, యూత్ సభ్యులు వట్టెకు మధు, ఆలంపల్లి రాము, కొత్తపల్లి మైసయ్య, మహిళలు మాజీ ఎంపీటీసీ నకిరేకంటి సువార్త సైదులు, మేడే కరుణమ్మ, నెమలి వెంకటలక్ష్మి, రాములమ్మ, మాతంగి మేరమ్మ, బచ్చలకూరి తిరపమ్మ, పిట్ట మరియమ్మ, నందిపాటి నూకలమ్మ, రేమిడాల సైదమ్మ, పిట్ట లక్ష్మమ్మ.మొదలైన వారు పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టు దాహార్తి తీర్చాలి

చెరువులు, కుంటలను తక్షణమే నింపాలి

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 13:

?కృష్ణా నదిపై శ్రీశైలంతో సహా మిగతా ప్రాజెక్టులన్నీ నిండి నీటిని విడుదల చేస్తుంటే, నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని చెరువులను, కుంటలను నింపాలనే సోయి తెలంగాణ ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరం.? సాగర్ ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలను తక్షణమే నీటితో నింపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం బారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ శ్రవంతికి వినతిపత్రం సమర్పించారు.?పడిపోయిన భూగర్భ జలాలు: ఈ సందర్భంగా పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆయకట్టు పరిధిలో భూగర్భ జలాలు ఎన్నడూ లేనంతగా పడిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?పంటలు ఎండిపోయే ప్రమాదం: బోర్ల కింద, బావుల కింద సాగు చేసిన పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేదని, చివరికి తాగునీటికి కూడా తీవ్ర అభద్రత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.?రైతుల హక్కులను కాపాడాలి!?ఆంధ్రప్రదేశ్ పాలకులు శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా సాగుకు నీటిని విడుదల చేస్తున్నప్పుడు, మన ప్రభుత్వం శ్రీశైలం నుండి నీటిని తీసుకుని చెరువులను నింపడం ఎంతమాత్రం వింత కోరిక కాదని, అది తెలంగాణ రైతుల హక్కు అని ఆయన స్పష్టం చేశారు.?ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చెరువులు, కుంటలను నింపి భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ఏపీ పాలకులకు దీటుగా తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు.?ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, చెవ్వ ఎంకన్న, తిరగమల్ల కిరణ్, పోకల ఆంజనేయులు, కుందూరు వెంకటరెడ్డి, జొన్నలగడ్డ తిరపయ్య, షేక్ సుభాని, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



సైబర్ క్రైమ్ మోసాలు - సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులచే అవగాహన కార్యక్రమం

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 13:

హైదరాబాద్‌లోని నారాయణగూడలో ఉన్న జాహ్నవి కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఇ. తులసి సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, ఓటీపీ మోసాలు, పెట్టుబడి మోసాలు, ఆన్‌లైన్ రుణ మోసాలు, ఏపీకే మాల్వేర్ మోసాలు, కస్టమర్ కేర్ మోసాలు మరియు సోషల్ మీడియాలో నకిలీ ఖాతాల ద్వారా జరిగే మోసాల వంటి ప్రధాన ఆన్‌లైన్ మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్యమైన సైబర్ భద్రతా జాగ్రత్తలను కూడా వివరించారు, వాటిలో కొన్ని:(1) :తెలియని ఏపీకే ఫైల్స్ / రిమోట్ యాక్సెస్ అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేయవద్దు(2) :బ్యాంక్ వివరాలు, పిన్, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు లేదా వ్యక్తిగత ఐడీలను ఎప్పుడూ పంచుకోవద్దు(3): ఉద్యోగ / రుణ ఆఫర్లు మరియు ప్రకటనలకు స్పందించే ముందు వాటి ప్రామాణికతను ధృవీకరించుకోండి(4): కస్టమర్ సహాయం కోసం ఎల్లప్పుడూ అధికారిక వెబ్‌సైట్‌లు మరియు హెల్ప్‌లైన్‌లను ఉపయోగించండిలి(5): డబ్బు కోసం లేదా ఇతర కారణాల కోసం తెలిసిన/తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతాలను ఇవ్వవద్దు.(6): ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ లేదా తెలియని వెబ్‌సైట్‌ల ద్వారా వచ్చే పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దు.(7): సైబర్ మోసాలను వెంటనే 1930 మరియు cybercrime.gov.in కు తెలియచేయండి

పశాంతి హిల్స్ డివిజన్ ప్రజలకు ముఖ్య సమాచారం

-- కొత్త పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం



Balapur(మీడియాటుడే రిపోర్టర్) ఆగష్టు 13 న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లను విడుదల చేసిన నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రశాంతి హిల్స్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ ఇన్‌చార్జ్, కోఆర్డినేటర్ మరియు కంటెస్టెంట్ కార్పొరేటర్ ధరవత్ స్వామి నాయక్ కోరారు.కొత్తగా దరఖాస్తు చేసుకునే అర్హుల కోసం ముఖ్యంగా వితంతు పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, వికలాంగుల పెన్షన్, గీత కార్మికుల పెన్షన్, డయాలసిస్ పెన్షన్, చేనేత కార్మికుల పెన్షన్ తదితర పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.దరఖాస్తుకు అవసరమైన పత్రాలుఆధార్ కార్డుకరెంట్ బిల్లుగ్యాస్ బిల్లురేషన్ కార్డుఇన్‌కమ్ సర్టిఫికెట్బ్యాంక్ పాస్‌బుక్‌పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోడెత్ సర్టిఫికెట్ దివ్యాంగుల సర్టిఫికెట్‌డైవోర్స్ సర్టిఫికెట్‌డయాలసిస్ సర్టిఫికెట్‌సంబంధిత పథకానికి అవసరమైన ఇతర ద్రువపత్రాలుఅర్హత ఉన్న ప్రజలు అవసరమైన పత్రాలతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని స్వామి నాయక్ విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ట్లు:ధరవత్ స్వామి నాయక్ఇందిరమ్మ కమిటీ ఇన్‌చార్జ్ ఉ కోఆర్డినేటర్‌కంటెస్టెంట్ కార్పొరేటర్

క్షేత్ర సందర్శనలో వివిధ పంటల పరిశీలించిన శ్రీమతి ఎన్. నవత



చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 13

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి ఆర్ వి కే), వనపర్తి ఆధ్వర్యంలో చినంబావి మండలంలోని కొప్పునూరు, అయ్యవారిపల్లి మరియు లక్ష్మిపల్లి గ్రామాల్లో నిర్ధారణ క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ వి కె, వనపర్తి సమన్వయకర్త మరియు శాస్త్రవేత్త శ్రీమతి ఎన్. నవత, ఏ ఈ ఓ సుబహన్ పాష, చెరుకు క్షేత్ర అధికారి అప్సర్ రైతులుపాల్గొన్నారు. క్షేత్ర సందర్శనలో భాగంగా ఆయా గ్రామాల్లో సాగు చేస్తున్నమొక్కజొన్న, ఉల్లి, చెరకు మరియు కంది పంటల క్షేత్రాలను సందర్శించి పంటల ప్రస్తుత పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు.పంటల పెరుగుదల, పోషక లోపాలు, కలుపు సమస్యలు, చీడపీడల ఉనికి, నేల పరిస్థితులు మరియు రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించారు.మొక్కజొన్న పంటలో కలుపు మొక్కల నియంత్రణ, సమతుల్య పోషకాల వినియోగం, నానో ఎరువుల సమర్థవంతమైన వినియోగం మరియు పంట ఆరోగ్య పరిరక్షణపై రైతులకు శాస్త్రీయ సూచనలు అందించారు. ఉల్లి, చెరకు మరియు కంది పంటల్లో కూడా పంటల పెరుగుదల మరియు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు.అనంతరం మొక్కజొన్నలో నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పరీక్షలను సందర్శించారు. కలుపు నివారణ మందులవినియోగం, నానో యూరియా మరియు నానో డీఏపీ వినియోగంపై నిర్వహిస్తున్న ఆన్ ఫార్మ్ ట్రయల్స్‌ను పరిశీలించారు. క్షేత్రాల్లో ప్రయోగాల అమలు విధానం, పంట పెరుగుదల మరియు ఎరువుల వినియోగానికి పంట స్పందనను పరిశీలించి నమోదు చేశారు. రైతులకు నానో యూరియా మరియు నానో డీఏపీని సిఫారసు చేసిన పద్ధతిలో, సరైన మోతాదులో మరియు పంట దశకు అనుగుణంగా ఉపయోగించాలని సూచించారు.అలాగే కలుపు నివారణ మందులను పంటకు మరియు కలుపు మొక్కల దశకు అనుగుణంగా మాత్రమే ఉపయోగించాలని, మందుల మోతాదు మరియు పిచికారీ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వివరించారు.క్షేత్ర సందర్శన సందర్భంగా రైతులు తమ పంటల్లో ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు మరియు సిబ్బందితో చర్చించారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, శాస్త్రీయ పరిజ్ఞానం ఆధారంగా తగిన పరిష్కార మార్గాలను సూచించడం ద్వారాపంటలఉత్పాదకతను పెంచడానికి మరియు సాగు వ్యయాన్ని తగ్గించడానికి కృషి చేయాలని సూచించారు...ఈ క్షేత్ర సందర్శన ద్వారా రైతుల పంట సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించడంతో పాటు, ఆన్ ఫార్మ్ ట్రయల్స్ ద్వారా ఆధునిక వ్యవసాయ సాంకేతికతల ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశం కలిగింది అన్నారు.

కరీంనగర్ డైరీలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

ఫ్రీజర్ సరిగ్గా లేకపోవడం వలన ఐస్ క్రీమ్‌లో ఫంగస్

సీజ్ చేసిన ఆహార భద్రత అధికారి



జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 13

జగిత్యాల పట్టణంలోనీ కరీంనగర్ డైరీ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయగా 600 ఐస్ క్రీములు ఏప్రిల్ మాసంలోని తేదీ తయారీ ఉండగా ఫ్రీజర్ సరిగా పనిచేయక ఐస్ క్రీములు ఫంగస్ తో పాటు మెల్ట్ కావటంతో డైరీ నిర్వాహకులను ప్రశ్నించగా వాటిని రిటర్న్ పంపుతున్నాము అని సమాధానం తెలిపారు. మళ్ళీ వాటిని ఇతర ఐస్ క్రీములతో కలిసే అవకాశం ఉన్నందున వాటిని స్వాధీనం చేయడం జరిగిందని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తెలిపారు.

మీడియా టుడే

శుక్రవారం, ఆగస్టు 14, 2026

చిన్నంబావి మండల వాల్మీకి సంఘం నూతన కమిటీ ఎన్నిక



చిన్నంబావి మీడియా టుడే న్యూస్అగస్టు 13

చిన్నంబావి:మండల కేంద్రంలో గురువారం వాల్మీకి సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సంఘం సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. గత కమిటీ పదవీకాలం ముగియడంతో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన మండల అధ్యక్షుడిగా లక్ష్మిపల్లికి గ్రామానికి చెందిన మండ్ల స్వామినాయుడు, ఉపాధ్యక్షుడిగా పెద్దదగడకు చెందిన జింకల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా గడ్డ బస్వాపురం గ్రామానికి చెందిన బి.రమేష్ఎన్నికయ్యారు. ఇతర కార్యవర్గ సభ్యులను కూడాఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాల్మీకి సంఘం ఐక్యత, అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సంఘం నాయకులు, సభ్యులు శాలువాలతో సన్మానించి, స్వీట్లు పంచిఅభినందనలు తెలిపారు. నూతన కమిటీతో సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కె. పెద్ద నరసింహ, టి. కిషోర్‌నాయుడు, రామకృష్ణ, కృపేందర్‌నాయుడు, వెంకటేష్, బాలకృష్ణ, జింకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యస్ జె యస్ వీడియోస్ చానల్ ఆల్బమ్ ద్వారా బాలలం

బాలలం పాట ఆవిష్కరించిన ఈరసరపు యాదగిరి



ఆలేరు ఆర్సీ,ఆగస్ట్13/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాలలో ఎస్ జె ఎస్ మ్యూజిక్ చెందిన ఆల్బమ్ ను ఆవిష్కరించిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య,ఉపసర్పంచ్ సాయిప్రసాద్,నాయకులు పొడిశెట్టి వెంకన్న,భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

SIRకు సంబంధించిన జిల్లా సమాచారం కావాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగాజంగి నందయ్య

జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 13



పిసిసి ఆదేశాల మేరకు ూ×= కు సంబందించిన జగిత్యాల జిల్లా పూర్తి సమాచారం తెలుపవలసిందిగా జగిత్యాల జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి. నందయ్య గారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాలో ఓటు నమోదు ప్రక్రియ పట్ల పూర్తి సమాచారాన్ని తెలుపవలసిందిగా, ఓటర్ శాతం ఎంతవరకు జరిగిందో పూర్తిస్థాయిలో తెలుపవలసిందిగా జిల్లా కలెక్టర్ గారిని కోరినారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ. ముకేష్ ఖన్నా పాల్గొన్నారు.

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందేలా నీటి శుద్ధి ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలి

బుగ్గపల్లిలోని 75 ఎంఎల్‌డీ మిషన్ భగీరథ నీటి శుద్ధి ప్లాంట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
సి రమేష్ రెడ్డి ఆగస్టు 13



క్షేత్రస్థాయిలోనూ నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పెద్దమందడి మండలం బుగ్గపల్లి వద్ద ఉన్న 75 ఎంఎల్‌డీ సామర్థ్యం గల మిషన్ భగీరథ నీటి శుద్ధి ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మొక్కను నాటారు. అనంతరం మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకట రమణతో కలిసి నీటి శుద్ధి ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ప్లాంట్‌లో నీటి ప్రవాహం, ఫిల్టరేషన్ ప్రక్రియకు సంబంధించిన ఫ్లో డయాగ్రామ్‌ను కలెక్టర్ పరిశీలించారు. గౌరిదేవిపల్లి రిజర్వాయర్ నుంచి నీరు ప్లాంట్‌కు ఏ విధంగా చేరుతుంది, ప్లాంట్‌కు చేరిన అనంతరం వివిధ దశల్లో నీటిని ఏ విధంగా శుద్ధి చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్లాంట్‌లోని నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను కలెక్టర్ సందర్శించారు. నీటి వడపోత (ఫిల్ట్రేషన్) ప్రక్రియ, నీటి నాణ్యతను పరీక్షించే విధానం, శుద్ధి చేసిన నీటి నాణ్యతను నిర్ధారించే పరీక్షలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నుంచి ప్రజలకు సరఫరా చేసే సమయంలో ఉన్న నీటి నాణ్యత క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరే వరకు అదే స్థాయిలో కొనసాగుతుందా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు క్షేత్రస్థాయిలో కూడా నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, నీటి శుద్ధి ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ అంజద్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక సర్పంచ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ల అందిస్తాం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

నూతన పెన్షన్ల కోసం ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, డయాలసిస్, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు, తలసేమియా బాధితులకు నూతన పెన్షన్లు

గీత, చేనేత కార్మికులకు 50 ఏళ్ల నుంచే పెన్షన్.. దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన

ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల పెన్షన్ల పంపిణీ



జగిత్యాల మీడియా టుడే- ఆగస్ట్ 13

జగిత్యాల జిల్లా కేంద్రంలో ని కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సంజయ్ కుమార్, జువ్వాడి నర్సింగారావులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్ల పంపిణీ పై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు .మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హులైన వర్గాలకు నూతన పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో బిల్ కలెక్టర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నూతన పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల మేర పెన్షన్లు ప్రభుత్వం అందిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం అందుతున్న పెన్షన్లకు అదనంగా నూతన పెన్షన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అర్హులైన వారందరికీ సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.గీత కార్మికులు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు నుంచే పెన్షన్ పొందే అవకాశం కల్పిస్తున్నామని, దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన ప్రకారం పెన్షన్ అందిస్తామని మంత్రి తెలిపారు. నూతన పెన్షన్లతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.నూతన పెన్షన్లకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి సీతక్కకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో పర్యటించిన సమయంలో కొత్త పెన్షన్ల కోసం అనేక మంది ప్రజలు తమకు విజ్ఞప్తులు చేశారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు

తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య

రాష్ట్రంలోని యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే చోట నాణ్యమైన విద్యను అభ్యసించేలా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు పెండింగ్ బిల్లుల చెల్లింపులు

గురుకులాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.1,000 కోట్ల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసిందని మంత్రి తెలిపారు. సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన బిల్లులను ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

సాగునీటికి కొరత లేకుండా చర్యలు

సాగునీటి అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల సమీక్ష నిర్వహించారని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో వెలుమ కార్పొరేషన్ చైర్పర్సన్ జువ్వాడ నరసింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్, డి ఆర్ డి ఓ రఘువరన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాను కోల్పోతున్న రైతులు

పంట సాగు చేస్తున్న వర్తించని భీమా కారణాలతో ఆందోళన చెందుతున్న రైతులు

వారసత్వం గా ఉన్న భూమి పిల్లల పేరున నమోదు కాకపోవడం - ఉప సర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి

మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 13:

పంటలు సాగు చేస్తున్న రైతుల్లో పలువురు రైతులు బీమా సౌకర్యాన్ని కోల్పోతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని పొనుగోడు ఉప సర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో భీమా నమోదు కాకపోవడం, భూమి వివరాలు,పట్టాదార్ పాస్ బుక్కు, వివరాల్లో తేడాలు, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. రైతు ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకం ఎంతో కీలకంగా మారింది. అయితే పథకంలో నమోదు ప్రక్రియలో ఏర్పడుతున్న సాంకేతిక, పరిపాలన సమస్యల కారణంగా అర్హులైన కొందరు రైతులు బీమా పరిధిలోకి రాకపోవడంతో ఆ కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది.ప్రధాన కారణాలుభూమి రికార్డుల్లో పేర్లు, వివరాలు తప్పు ఉండటం. పట్టాదారు పాస్ బుక్, ఆధార్, బ్యాంకు ఖాత వివరాల్లో వ్యత్యాసం ఉండడం వారసత్వంగా వచ్చిన భూములను రికార్డుల్లో సకాలంలో నమోదు చేయకపోవడం,కొందరు రైతులు పిల్లల పేరున పట్టా మార్పిడి చేయకపోవడం. ఆధార అనుసంధానం ఇతర వివరాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం సాగు చేస్తున్న భూమి వివరాలు అధికారిక రికార్డుల్లో ఉన్న వివరాలకు మధ్య తేడాలు ఉండటం అవగాహన కల్పించాలి రైతు బీమా నమోదు, అర్హత, నామిని వివరాలు తదితర అంశాలపై గ్రామస్థాయిలో రైతులకు అధికారులు అవగాహన కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. భీమా నమోదు కాకుండా మిగిలిపోయిన రైతులను గుర్తించి, వారి వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భూమి రికార్డులు, ఆధార్, బ్యాంకు ఖాతా, నామిని వివరాలను సరిచూసుకునేందుకు ప్రత్యేకంగా గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించాలని ఆయన కోరారు. అర్హత ఉన్న రైతు కూడా సాంకేతిక లేదా రికార్డుల సమస్యల కారణంగా రైతు బీమా ప్రయోజనాన్ని కోల్పోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పోతిరెడ్డిపాడు

సందర్శనను అడ్డుకున్న ఆంధ్రా పోలీసులు



వనపర్తి జిల్లా మీడియా టుడే
ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 13

ఆంధ్రా జలదోపిడిని అడ్డుకోలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల నిరంజనుడి ఆగ్రహం. ఎల్లినో పేరిట ఆంధ్రకు సాగు నీళ్లు దోచిపెడుతున్న రేవంత్ రెడ్డి. పోలీసుల తీరుతో హైవేపై నిరసన వ్యక్తం చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పోతిరెడ్డిపాడు కు వెళ్లి తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడదామని వెళ్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నీ జూపాడు బంగ్లా నేషనల్ హై వే వద్ద అడ్డుకున్న ఏపీ పోలీసులు..మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కామెంట్స్..తెలంగాణ నీళ్ళు ఏపీ కి దోచిపెట్టే బానిస ప్రభుత్వం నడుస్తుంది..శ్రీశైలం ప్రాజెక్ట్ మీద పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ చూద్దామని వచ్చాం..ఏపీ లో కూడా పంటలు పండాలి..అభ్యంతరం లేదు..కృష్ణా నదీ లో పోతిరెడ్డిపాడు ద్వారా నీళ్లు తీసుకుంటున్నారు ..గ్రావిటీతో నాలుగైదు టీ ఏం సి లు రోజు తీసుకుంటున్నారు..802 మీటర్లు అడుగునా మా వైపు మోటార్ల తో ఎత్తిపోయాలి..మాకు ఎఫ్ఆర్ఎ లో మూడు పంప్ లు పని చేస్తాయి..0.2 టి ఏం సి నీళ్ళు మాత్రమే ఎత్తి పోయాలి..ఐదారు రోజులు ఎత్తిపోస్తే ఒక టీ ఎంసి అవుతుంది.తెలంగాణ ప్రభుత్వం ఘోరమైన వైఫల్యాన్ని ప్రజలకు తెలియజేయడానికి వచ్చాం..ఎల్ నినో ప్రభావం రెండు రాష్ట్రాలకు ఒకేలా ఉంటుంది..తెలంగాణకు వేరే విధంగా ఉండదు.ఏపీ నీళ్ళు ఇస్తున్నపుడు తెలంగాణ ఎందుకు ఇవ్వలేదు.ఆంధ్రా ప్రాంతానికి నీళ్ళు ఇవ్వగలిగినప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు..కల్వకుర్తి మోటర్లు సరిగా నడపడం లేదు..మేము ఒత్తిడి తెచ్చేవరకు నీళ్ళు విడుదల చేయలేదు.162 కిలోమీటర్ల పొడవు ఉండే కాలువలో 102 కిలోమీటర్ల దూరం నీళ్ళు పోలేదు..జూరాల నుండి నిన్న కూడా ఎనభై వేల క్యూసెక్కులు శ్రీశైలం చేరుతున్నాయి.ఎగువ నుండి వరద ఎక్కువ వస్తుంది.జూరాల ఆయకట్టు , లిఫ్ట్ లకు నీళ్ళకు ఇబ్బంది లేదు..నిన్న ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ అడ్వైసరీ బోర్డు మీటింగ్ లో రైతులకు స్పష్టత ఇవ్వలేదు..ప్రజలకు వాస్తవాలు దాచిపెడుతున్నారు..మంచినీళ్లకు చెరువు లో నింపే నీళ్ళు అవసరం లేదు.రైతులకు సంబంధించిన ప్రాజెక్ట్ చూడటానికి ఇబ్బంది ఏంటి?తెలంగాణ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని మేము వచ్చాం.పోతిరెడ్డిపాడు చూడొద్దని అపారు..శ్రీశైలం మీద ఆధారపడిన పంటలకు ఇబ్బంది లేదు..రైతులను వంచిస్తున్నారు.వానాకాలం పంటలకు నీళ్లు ఇచ్చేందుకు ఇబ్బంది లేదు..రీ జనరేటెడ్ వాటర్ మనకు వస్తాయి..జూరాల మీద ఆధారపడిన పంప్ లు ఆన్ ఆఫ్ పద్ధతిలో చేస్తాం.బీ ఆర్ఎస్ హయాంలో శ్రీశైలంలో వంద టీ ఏం సి లు ఉన్నపుడు కూడా నలభై టీ ఏం సి నీళ్ళు రైతులకు నీళ్ళు ఇచ్చాం..పోతిరెడ్డిపాడు నుండి ఎనిమిది తొమ్మిది వేల క్యూసెక్కులు నీళ్లు డ్రా చేస్తున్నామని చెప్తున్నారు..కానీ యాభై వేల క్యూసెక్కుల నీళ్లు డ్రా చేస్తున్నారు..ఏపీ నీళ్ళు ఇస్తున్నది..మనం ఎందుకు ఇవ్వట్లేదు..మేము ఆందోళన చేయడానికి..నిరసన చేయట్లేదు..ఇది అన్యాయం... దుర్మార్గం..మనవి మనకు దక్కకుండా..మన నీళ్ళు, వాళ్ళ నీళ్ళు అన్ని వాళ్ళకు ఇస్తున్నారు.ఏపీ పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నాం. పాలమూరు జిల్లా కు నీళ్ళు దక్కకుండా చేస్తున్నారు.జిల్లా ఎమ్మెల్యే లకు,మంత్రులకు బాధ్యత లేదు.

ఉచిత ఆరోగ్య పరీక్షల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందించనున్న ఉచిత ఆరోగ్య పరీక్షల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,డిఆర్ డిఏ నాగిరెడ్డి,డిఎంహెచ్వో మనోహర్,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కుటుంబాల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని,వారి ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అవసరమైన ఆరోగ్య పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల మహిళలు తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకుని తగిన వైద్యం పొందేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బీర్ల అయిలయ్య తెలిపారు.

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం

ఆలేరు ఆర్సీ,ఆగస్టు13/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశభక్తి, జాతీయ ఐక్యత మరియు దేశ సమగ్రతను చాటుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో దేశభక్తి భావనను పెంపొందించడంతో పాటు, జాతీయ జెండా పట్ల గౌరవాన్ని చాటడమే లక్ష్యమని తెలిపారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూరు(ఎం)సర్పంచ్ బీసు ధనలక్ష్మి,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ పాల్గొని మాట్లాడుతూ భారత జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గోరుపెల్లి మల్లారెడ్డి,మజ్జిగ లక్ష్మణ్ ఉపాధ్యక్షులు పరకాల రాంబాబు లోడి బద్రి భూత్ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య పొడుగు వెంకటేశం అంబోజు కృష్ణ మెట్టి కృష్ణారెడ్డి వినోద్ బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ కొల్లోజు శోభన్ బాబు యాస శ్రీనివాస్ రెడ్డి ఎరుకలు వాసుదేవ్ ఉప్పలయ్య గౌడ్ అంబోజ అంజయ్య బూడిది



నరసింహ గజ్జెల్లి మధు గడ్డం స్వామి గుర్రం చైతన్య బీజేవైఎం నాయకులు పైల ప్రశాంత్ భాష బోయిన లింగయ్య బొజ్జ పవన్ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు, యువత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పర్మిషన్ తీసుకున్న తర్వాతే బోర్లు వేయాలి



త్రిపురారం: ఆగస్టు 13 మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)
త్రిపురారం మండలంలోని అన్ని గ్రామాల్లో పంట పొలాలు, నివాస గృహాల వద్ద బోర్లు వేయించే ముందు తప్పనిసరిగా సంబంధిత అనుమతులు తీసుకోవాలని తహసీల్దార్ గాజుల ప్రమీల సూచించారు. అనుమతులు లేకుండా బోర్లు వేస్తే నిబంధనల ప్రకారం రూ. 1 లక్ష వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ మేరకు త్రిపురారం మండలంలోని జీపీఓలు, బోర్లు వేయించే నిర్వాహకులతో తహసీల్దార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనుమతులు లేకుండా బోర్లు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు.

కల్వకుర్తి 10వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 13
పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ ఏజాస్ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ హాజరై పనులకు శ్రీకారం చుట్టారుఈ సందర్భంగా 10వ వార్డు రాఘవేంద్ర కాలనీ వాసులు మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గణేష్ యాదవ్, రెహానా బేగం, షకీర్ పాషా, ముక్తేదర్, అఖిల్, శశి గౌడ్, సంజన తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడిన నీటి ఎద్దడిని తట్టకోవడానికి నీటిని పొదుపుగా వాడుకోవాలి- సర్పంచ్ బీసు ధనలక్ష్మి



ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు మార్కెట్ యార్డ్ పక్కన బోరులో కొత్త మోటరు పైపులు వైరు స్టాటరు ఫిట్ చేయించి నీళ్లు పోయించడం జరిగింది. దీంతో పాత హరిజనవాడ మరియు శివాలయం వరకు ఒకటో వార్డు రెండో వార్డ్ కు నీళ్ల సమస్య తీరే అవకాశం ఉంది.గ్రామ ప్రజలు ఎల్ నినో ప్రభావం వల్ల నీటి ఎద్దడి ఏర్పడటం జరిగింది. గ్రామ ప్రజలు నీటిని వృధాగా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని గ్రామ ప్రజలను కోరిన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్.

గీతంలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

నూతన విద్యార్థులను స్వాగతించిన స్కూల్ ఆఫ్ బిజినెస్

సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 13 :
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 2026-27 బ్యాచ్ కు ఘనంగా ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించి, నూతన విద్యార్థులను ఘనంగా స్వాగతించాయి. సంగీతం, నృత్యం, స్కిట్లు, ర్యాంప్ వాక్ లు, విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో గీతం ప్రాంగణమంతా కళకళలాడింది. ఫుడ్ స్టాల్స్, ఆటలు, ఫోటోబూత్ లు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఫ్రెషర్స్ కు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, తోటి విద్యార్థులు, సీనియర్లతో మమేకమవ్వడానికి ఒక అవకాశాన్ని కల్పించాయి. విద్యార్థులు నేర్చుకోవడానికి, ఒకరితో ఒకరు మమేకమవ్వడానికి, తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, చిరస్మరణీయమైన జ్ఞాపకాలను నిర్మించుకోవడానికి ప్రోత్సహించే ఉత్సాహభరితమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించాలనే గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. తమ విశ్వవిద్యాలయ ప్రయాణానికి ఒక చిరస్మరణీయమైన ఆరంభాన్ని అందించినందుకు ఫ్రెషర్స్ తమ సీనియర్లకు కృతజ్ఞతలు తెలియజేయడంతో, ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలన



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి శ్రీ రమేష్ రెడ్డి ఆగస్టు 13
పెబ్బేరు పట్టణంలోని ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని, మౌలిక వసతుల ఏర్పాటును అధికారులను అడిగి తెలుసుకున్నారు.కేంద్ర నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.అలాగే, కేంద్రానికి అవసరమైన ఫెన్సింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
కేంద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, నిర్వహణకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పీడీ, డీఆర్డీఏ, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్, ఏఈ (పంచాయతీరాజ్) మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష



మిర్యాలగూడ: ఆగస్టు 13
మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)
మిర్యాలగూడలో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడు మహమ్మద్ జాకీర్ బాబాకు నల్లగొండ జిల్లా పోక్సో న్యాయస్థానం 25 ఏళ్ల కారాగార శిక్ష విధించింది. ఈ కేసులో కిడ్నాప్‌కు సంబంధించి ఐదేళ్ల జైలు శిక్ష, పోక్సో చట్టంలోని సెక్షన్ 3, 4 కింద మరో 20 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. 2020 మే 30న మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు కేసు నమోదైంది. సోషల్ మీడియా ద్వారా మైనర్ బాలికతో పరిచయం పెంచుకున్న నిందితుడు, అనంతరం బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.కేసు విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ బలమైన వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ వాదనలు, సమర్పించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకున్న నల్లగొండ జిల్లా పోక్సో న్యాయస్థానం నిందితుడికి మొత్తం 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అలాగే బాధిత మైనర్ బాలికకు రూ. 5 లక్షల పరిహారం అందించాలని న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసులో అప్పటి మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి. శ్రీనివాస్ రెడ్డి, జఐ బి. అఖిల్, భరోసా లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన తదితరులు దర్యాప్తు, బాధితురాలికి సహాయ చర్యల్లో సహకరించినట్లు అధికారులు తెలిపారు.ఈ తీర్పుతో బాలలపై లైంగిక నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవనే సందేశం వెలువడిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్ సంతోష శ్రీనివాస్



ఆలేరు ఆర్సీ,ఆగస్టు13/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల చదువులకు, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింగ్ రావు, స్కూల్ హెడ్ మాస్టర్ సార్ ఉపాధ్యాయుల బృందం, మరియు ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మరపు రామకృష్ణ, లక్ష్మీ బాలరాజు, ఓరుగంటి మానస నాగరాజు, ఎస్.కె గాలిబి యాకూబ్, బిట్కూర్ మహేష్ స్కూల్ చైర్మన్ ఓరుగంటి రమ్య, వైస్ చైర్మన్ బొమ్మరపు అనురాధ, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హెచ్చరికలు పట్టించుకోని అధికారులు.. ప్రమాదం జరిగిన తర్వాతైనా చర్యలు తీసుకుంటారా



ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:
వరంగల్--హైదరాబాద్ జాతీయ రహదారిపై సోమరాజుగూడెం ఎదురుగా రోడ్డుపై వెలిసిన గుడిసెల్లో కంకుల విక్రయాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.
రహదారిపై వాహనాలను నిలిపివేసి కంకులు కొనుగోలు చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.ఈ సమస్యపై గతంలోనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆగి ఉన్న వాహనాల కారణంగా స్కూటీపై ప్రయాణిస్తున్న కొల్లూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ప్రమాదం సంభవించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై అనధికార గుడిసెలు, రోడ్డుపై వాహనాల నిలుపుదలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాతైనా అధికారులు మేల్కొంటారా?

కొలనుపాక వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు



ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొలనుపాక వాగు హై లెవెల్ వంతెన నిర్మాణ పనులను ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులకు, కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేయడం జరిగింది. దశాబ్దాలుగా ప్రయాణ ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు ఈ వంతెన నిర్మాణం పూర్తయితే శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గంధమల్ల అశోక్(ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి), గాదే సోమిరెడ్డి(కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షులు), ఇమ్రాన్ ఖాన్,వార్డు సభ్యులు సిహెచ్. రమేష్, ఎం. సత్తయ్య, వి. పరశురాములు,వి. నరసింహులు, మరియు డాక్టర్ రమేష్, సాయి,దూడల రమేష్, తదితర మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలకానగర్‌లో నయారా పెట్రోల్ బంక్ నిర్వాకం

వాహనానికి బదులు ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్.. భద్రతా నిబంధనలు గాలికొదిలారా

మండే ఇంధనంతో బంక్ యాజమాన్యం నిర్లక్ష్యమా?

ఘటన కనిపిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదా? పర్యవేక్షణపై ప్రశ్నలు

ప్రజల ప్రాణాలతో చెలగాటమా? నిబంధనలపై తక్షణ విచారణకు డిమాండ్



ఉప్పల్, ఆగస్టు 13 (మీడియా టుడే ప్రతినిధి సురేష్ ఇడపాక):

చిలకానగర్‌లోని నయారా పెట్రోల్ బంక్‌లో పెట్రోల్‌ను ప్లాస్టిక్ బాటిల్‌లో నింపుతున్న దృశ్యాలు వెలుగులోకి రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వాహనాల్లో ఇంధనం నింపాల్సిన పెట్రోల్ బంక్‌లో ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్ నింపుతున్న ఘటనపై భద్రతా నిబంధనలు ఎంతవరకు అమలవుతున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

భద్రతా ప్రమాణాలు ఎక్కడ?

పెట్రోల్ అత్యంత మండే ఇంధనం కావడంతో దాని విక్రయం, నిల్వ, నిర్వహణ విషయంలో అత్యంత జాగ్రత్త అవసరం. అలాంటి ఇంధనాన్ని ప్లాస్టిక్ బాటిల్‌లో నింపుతున్న దృశ్యాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విధంగా ఇంధనం విక్రయించేందుకు నిబంధనల ప్రకారం అనుమతి ఉందా? ఉంటే ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించాలి? అన్న విషయాలను సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

బంక్ యాజమాన్యం బాధ్యత ఏంటి?

బంక్‌లో ఇంధనం నింపే సిబ్బంది భద్రతా నిబంధనలను పాటించేలా చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంటుంది. ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్ నింపుతున్న ఘటన నిజమైతే, దీనిపై బంక్ యాజమాన్యం ఏ విధమైన భద్రతా చర్యలు తీసుకుంది? సిబ్బందికి నిబంధనలపై అవగాహన కల్పించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఒక్క చిన్న నిర్లక్ష్యం కారణంగా అగ్ని ప్రమాదం సంభవిస్తే దాని ప్రభావం బంక్‌కే పరిమితం కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలపై పడే అవకాశం ఉంది. దీంతో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని యాజమాన్యం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏదీ?

పెట్రోల్ బంక్‌లలో భద్రతా ప్రమాణాలు, ఇంధన విక్రయ విధానాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ ఎంతవరకు జరుగుతోందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.వీడియో, ఫొటోల్లో కనిపిస్తున్న ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి. బాటిళ్లలో పెట్రోల్ విక్రయానికి అనుమతి ఉందా? నిబంధనలు ఏం చెబుతున్నాయి? బంక్‌లో భద్రతా ప్రమాణాలు పూర్తిగా అమలవుతున్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవా?

అధికారుల తనిఖీలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బంక్ యాజమాన్యం, సంబంధిత సిబ్బంది బాధ్యతపై విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రత విషయంలో రాజీ పడకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.ఇంధనం విక్రయించే కేంద్రాల్లో భద్రతే ప్రథమ ప్రాధాన్యం కావాలి.. లాభాల కోసం నిబంధనలను పక్కన పెడితే మాత్రం అధికారుల తనిఖీలు, చర్యలు తప్పనిసరిగా ఉండాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

ముఖ్యమంత్రి పర్యటనకు మేడారం ముస్తాబు

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి.

మేడారం ఆలయ తుది దశ అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి.

సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి ఒంటరి, వితంతు మహిళల పింఛన్లకు శ్రీకారం.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా ఎస్.ఎస్ తాడ్వాయి ఆగష్టు13(మీడియా టుడే)

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మేడారం ప్రాంతాన్ని ముస్తాబు చేయాలని, ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి ఒంటరి, వితంతు మహిళల పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.గురువారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వస్సల్ టోప్పో లతో కలిసి పరిశీలించారుఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇప్పటికే రెండుసార్లు మేడారం ప్రాంగణానికి వచ్చి శ్రీ సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చి పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు మహాజాతరకు ముందు కుటుంబ సమేతంగా వనదేవతలను దర్శించుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సహచరులతో కలిసి మేడారంలో బస చేసి, ములుగు జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించారని తెలిపారు.ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి మరోసారి మేడారానికి వస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భవిష్యత్తులో చేపట్టాల్సిన విస్తరణ, అభివృద్ధి పనులపై సూచనలు, సలహాలు, ఆదేశాలు ఇవ్వనున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, మార్గదర్శకత్వానికి అనుగుణంగా మేడారాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.మేడారానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు ములుగు జిల్లా, నియోజకవర్గ ప్రజల తరఫున పేరుపేరునా స్వాగతం పలుకుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి మేడారం ఆలయ ప్రాంగణంలో పర్యటించనున్న నేపథ్యంలో భక్తులు, స్థానిక ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు.వనదేవతలను దర్శించుకున్న అనంతరం శ్రీ సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు పింఛన్లు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించాలనే లక్ష్యంతో సంతృప్తి స్థాయిలో పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించి, అర్హులను గుర్తించి పింఛన్లు అందించాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని తెలిపారు. సమ్మక్క--సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రతి మహిళ సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని వారి సన్నిధి నుంచే ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఏ.ఎస్.పి మనన్ భట్, జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, గుత్తేదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

మహిళా శక్తిని వ్యాపార శక్తిగా మార్చడమే లక్ష్యం - స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి -ములుగు పర్యాటక సంపద మహిళల ఆర్థికాభివృద్ధికి అవకాశాల గని

మహిళా వ్యాపారాలకు కొత్త దిశగా 'ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్' - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా ఆగష్టు13(మీడియా టుడే)

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం సహాయక సంఘాల సభ్యులను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని,మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉపాధి కల్పించే ఉన్నత స్థాయికి చేరుకోవాలని,మహిళా వ్యాపారాలకు కొత్త దిశగా ఇంక్యుబేటర్ కార్యక్రమం నూతన వేదికగా మారుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ తెలంగాణ ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ హైదరాబాద్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ అవగాహన, ప్రణాళిక కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను గుర్తించి, వాటిని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, ఆర్థిక సహకారం అందించాలని ప్రధాన ఉద్దేశంతో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 మహిళా ఆధారిత వ్యాపారాలను గుర్తించి, వాటి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా మహిళలను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అర్హత కలిగిన మహిళా వ్యాపారవేత్తలకు వ్యాపార విస్తరణ, మార్కెటింగ్, యంత్రాలు, పరికరాలు, ముడిసరుకు తదితర అవసరాల కోసం రూ.లక్ష నుంచి రూ.15 లక్షల వరకు గ్రాంట్ పొందే అవకాశం తో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ తెలంగాణ ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ హైదరాబాద్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబాలు బాగుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళల సామర్థ్యంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అపారమైన నమ్మకం ఉందని, అందుకే మహిళా సంఘాలకు వివిధ వ్యాపార, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారిని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. వడ్డీలేని రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు మహిళా సంఘాలు తీసుకున్న రుణాలపై వడ్డీని ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తోందని, ములుగు జిల్లాలో ఇప్పటివరకు సుమారు రూ.13 కోట్ల వడ్డీ మొత్తాన్ని మహిళలకు తిరిగి చెల్లించినట్లు వెల్లడించారు.మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు మండల సమాఖ్యలకు బస్సులను అందించి ఆదాయ మార్గాలను సృష్టిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ఒంటరి, వితంతు మహిళలకు పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ఆగస్టు 16వ తేదీన శ్రీ సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు.అర్హులైన వారిని గుర్తించి ఆగస్టు 31వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పింఛన్లు అందించేలాచర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల కోసం పోరాడి వనదేవతలుగా కొలువుదీరిన సమ్మక్క--సారలమ్మ మహిళలందరికీ గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు.మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా సొంత వ్యాపారాలను ఏర్పాటు చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని, తద్వారా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. బిట్స్ పిలానీ సహకారంతో అందించే శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మండలం నుంచి వ్యాపారం పట్ల ఆసక్తి, వినూత్న ఆలోచనలు కలిగిన మహిళలను గుర్తించి శిక్షణకు ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న వ్యాపారంతో ప్రారంభించి సరైన శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలను అందిపుచ్చుకుంటే మహిళలు విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగవచ్చని అన్నారు.ములుగు జిల్లాలోని అపారమైన ప్రకృతి, పర్యాటక సంపదను మహిళల ఆర్థికాభివృద్ధికి అనుసంధానం చేయాలని మంత్రి సూచించారు. మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ, రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు, బొగత జలపాతం, గోదావరి తీరం, దట్టమైన అడవులతో జిల్లా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్లు, మొబైల్ టిఫిన్ కేంద్రాలు, స్థానిక ఆహార ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానికంగా లభించే ఇప్పపువ్వు, అరటి, మిరప తదితర ఉత్పత్తులకు విలువ జోడించి ప్యాకేజింగ్, మార్కెటింగ్ చేయడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మహిళా సంఘాల విజయగాథలు ఇతర మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ప్రత్యేక మాసపత్రికను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. చిన్న స్థాయి నుంచి వ్యాపారవేత్తలుగా ఎదిగిన మహిళలు చేపట్టిన వ్యాపారాలు, సాధించిన విజయాలను అందులో ప్రచురిస్తామని చెప్పారు. గ్రామ, మండల స్థాయిలో విజయవంతమైన మహిళా వ్యాపారవేత్తలను గుర్తించి వారి విజయగాథలను సెర్ప్‌కు పంపించాలని, ఫొటోలు, కథనాలు, వీడియోల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు చేరవేయాలని అధికారులకు సూచించారు.ములుగు జిల్లా భవిష్యత్తులో ప్రధాన పర్యాటక, విద్యా, వైద్య కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, సమ్మక్క--సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయం వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో జిల్లాలో వ్యాపార అవకాశాలు మరింత విస్తరిస్తాయని తెలిపారు. ఈ అవకాశాలను మహిళా సంఘాలు అందిపుచ్చుకునేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సుమారు రూ.1 కోటి 50 లక్షల తో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా, మరికొందరికి ఉపాధి కల్పించే శక్తిగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఆర్డీఓ రవీందర్, బిట్స్ పిలానీ ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కృష్ణ,జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె. అనూష, డీపీఎంలు, ఏపీఎంలు, సీఏలు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తలకు గాయమైతే నిర్లక్ష్యం వద్దు.. ప్రాణం పోవచ్చు!

తలకు దెబ్బ.. ప్రాణం మీదకు తెచ్చింది! 14 ఏళ్ల బాలుడికి అత్యవసర శస్త్రచికిత్స

మృత్యువు అంచుల నుంచి బాలుడిని కాపాడిన యశోదా వైద్యులు





కోదాడ, ఆగస్టు 13 (మీడియా టుడే)–:

రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైనప్పుడు బయటకు గాయం కనిపించకపోయినా నిర్లక్ష్యం చేయొద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పుర్రె లోపల రక్తస్రావం జరిగి మెదడుపై ఒత్తిడి పెరిగితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన 14 ఏళ్ల మల్లెబోయిన తేజ దురాజ్‌పల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు. మూర్ఛ రావడంతో మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షల్లో పుర్రె లోపల భారీగా రక్తం పేరుకుపోయి మెదడుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. మెదడు సహజ స్థానంలో నుంచి పక్కకు జరిగినట్లు నిర్ధారించారు. పక్కటెముక విరగడంతో ఊపిరితిత్తి చుట్టూ గాలి చేరినట్లు గుర్తించారు.డా. శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలోని వైద్యబృందం అత్యవసరంగా క్రానియోటమీ చేసి మెదడుపై ఒత్తిడి కలిగిస్తున్న రక్తాన్ని తొలగించింది. దెబ్బతిన్న పుర్రె ఎముకను టైటానియం ప్లేట్లు, స్క్రూలతో పునర్నిర్మించారు. ఊపిరితిత్తి సమస్యకు చికిత్సతో పాటు శ్వాసమార్గ నిర్వహణ కోసం ట్రాకియోస్టమీ చేశారు. న్యూరోసర్జరీ, క్రిటికల్ కేర్, కార్డియోథొరాసిక్, పీడియాట్రిక్స్ విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించి బాలుడి ప్రాణాలను కాపాడారు.

ప్రతి నిమిషం కీలకం

ప్రమాదం తర్వాత స్పృహ కోల్పోవడం, మూర్ఛ, అసాధారణ మగత, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని డా. శ్రీనివాస్ బొట్ల సూచించారు. సకాలంలో పరీక్షలు, అత్యవసర న్యూరోసర్జరీ అందితే శాశ్వత మెదడు నష్టాన్ని నివారించవచ్చని యశోదా మలక్‌పేట్ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్ బొట్ల (న్యూరోసర్జన్), వాసుకిరణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై కాంగ్రెస్ నాయకుల మార్నింగ్ వాక్ కార్యక్రమం



ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామంలో గురువారం రోజు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్, ఉచిత కరెంటు,రైతు సంక్షేమం, మహిళలు మరియు పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ, నాయకులు తమ వద్దకు వచ్చి సమస్యలను నేరుగా తెలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రోత్సాహం నింపేలా నోట్‌బుక్స్, బ్యాగులు, షూస్ పంపిణీ



నిర్మల్: లోకేశ్వరం మండలం (మీడియా టుడే): ఆగష్టు 13-2026

లోకేశ్వరం: ప్రభుత్వ జూనియర్ కళాశాల లోకేశ్వరంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. విజయలక్ష్మి ఆధ్వర్యంలో అధ్యాపకులు విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం, ఉత్సాహం పెంపొందించవచ్చని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని అధ్యాపకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ చేనేత సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

మీడియా టుడే(నల్లగొండ జిల్లా బ్యూరో

)మిర్యాలగూడ: ఆగస్టు 13



మిర్యాలగూడ చేనేత సహకార సంఘం పాలకమండలి ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గురువారం ఎన్నికల అధికారి (ఏఓ) అధికారికంగా విడుదల చేశారు. ఏఓ చేతుల మీదుగా నోటిఫికేషన్ విడుదల కావడంతో సంఘం పాలకమండలి ఎన్నికల ప్రక్రియకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్లైంది.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారితో పాటు చేనేత సహకార సంఘం మేనేజర్, ప్రస్తుత పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం సభ్యులు ఎన్నికల ప్రక్రియ సజావుగా, విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు.

పీఆర్సీ ప్రకటించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)త్రిపురారం: ఆగస్టు 13

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖూఖూజ (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) ఆధ్వర్యంలో నాలుగు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా త్రిపురారం మండల వీ=ూకు వినతిపత్రం అందజేశారు. పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, ఖూూను రద్దు చేసి ఖూూను పునరుద్ధరించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఖూఖుఖీ త్రిపురారం మండల అధ్యక్షులు కట్ల మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే పీఆర్సీని ప్రకటించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఖూఖుఖీ త్రిపురారం మండల ప్రధాన కార్యదర్శి జె. సైదులు, కోశాధికారి ఏ. దశరథ్, సీనియర్ నాయకులు శివశంకర్, హరి, వెంకట్ రామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజపేట మండలంలో యూరియా బుకింగ్ పేరుతో రైతులతో చెలగాటం

ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో యూరియా బుకింగ్ పేరుతో అధికారులు రైతులతో చెలగాటమాడుతున్నారంటున్న రాజాపేట రైతులు. పంటలకు ఎరువులు వేసే కీలక సమయంలో యూరియా దొరకక రైతులు తీవ్ర తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, సంబంధిత వ్యవసాయ అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో రైతులకు తప్పుడు సమాచారం ఇస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు.?ఆన్‌లైన్ బుకింగ్ పేరుతో “ఈరోజు యూరియా వచ్చింది” అని ముందుగా ప్రచారం చేయడం, సమయానికి తీరా చూస్తే ఆన్‌లైన్‌లో స్టాక్ ‘జీరో’ అని చూపించడం స్థానిక అధికారుల డ్రామాలకు అద్దం పడుతోంది. ?ముందస్తు బుకింగ్ పేరుతో ఏమైనా జరుగుతుందా! మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్ బుకింగ్ ఓపెన్ అవుతుందని చెప్పి, అంతకంటే ముందే రహస్యంగా సైట్ ఓపెన్ చేసి బడా బాబులకు, అనుకూలంగా బుక్ చేస్తున్నారనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గంటల తరబడి ఫోన్లలో, మీసేవ కేంద్రాల చుట్టూ తిరిగినా సాధారణ రైతులకు ఒక్క బస్తా యూరియా కూడా దక్కడం లేదు. నిజమైన రైతులకు అందాల్సిన యూరియా ఎవరి పాలవుతోందో అధికారులు సమాధానం చెప్పాలి! రాజపేట మండల రైతాంగానికి అవసరమైనంత యూరియాను ప్రభుత్వం వెంటనే అత్యవసరంగా సరఫరా చేయాలి.ఆన్‌లైన్ బుకింగ్ పేరుతో కంటితుడుపు చర్యలు చేస్తూ, బడా బాబులకు అమ్ముకుంటూ రైతులకు తప్పుడు సమాచారం ఇస్తున్న స్థానిక అధికారులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా మార్చి, ప్రతీ రైతుకూ నేరుగా యూరియా అందేలా సొసైటీలు/ఏఈఓల పర్యవేక్షణలో ప్రణాళిక రూపకల్పన చేయాలి. “అన్నదాతల కడుపు కొట్టి యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోం. ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రాజపేట మండల రైతులకు యూరియా అందివ్వకపోతే, మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం”అంటున్న రాజపేట మండల రైతాంగం.

పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు

ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్ష



ఉప్పల్ఆగస్టు13(మీడియా టుడే ప్రతినిధి):

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పసుల ప్రభాకర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకున్నారు.బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి కూడా ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని పసుల ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పెరుగుతున్న ధరల కనుగుణంగా కార్మికుల రోజువారి కూలిపెరగాలి

కార్మికులకు అండ సిఐటియుజెండా

ముత్యాలు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు



కోదాడ, ఆగస్టు 13 (మీడియా టుడే)–:

దేశంలో రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు కనుగుణంగా హమాలి కార్మికులకు ఎగుమతి దిగుమతి రేట్లు పెంచుకోవాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మిట్టగనుపుల ముత్యాలు అన్నారు స్థానిక కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్డులో ఫర్టిలైజర్ ఉ సీడ్స్ ఎరువుల బస్తాల ఎగుమతి దిగుమతి రేట్ల అగ్రిమెంట్ పై సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతున్న క్రమంలో కార్మికులు కష్టపడి పని చేస్తున్న రోజువారిగా వచ్చే కూలి సరిపోవడంలేదని వాటి కనుగుణంగా ఈరోజు ఫర్టిలైజర్ ఉ సీడ్స్ ఎరువు బస్తాల ఎగుమతి దిగుమతి పెంచుకోవడం జరిగిందని వారు అన్నారు. గతంలో ఉన్న దాని కంటే నేడు 19 శాతం రేట్లు పెంచుకోవడం జరిగిందని వారు అన్నారు కష్టపడి పని చేసుకుంటున్నా హమాలీ కార్మికులకు నేటికీ సొంత ఇల్లు లేక పట్టణాలకు వలస వచ్చి అద్దె ఇళ్లల్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం, అర్హులైన హమాలీ కార్మికులను గుర్తించి వారికి ఇల్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలని, రోజురోజుకు పెరుగుతున్న ధరలను ప్రభుత్వాలు కట్టడి చేయాలని వారు అన్నారు. చర్చలకు వచ్చిన యాజమాన్యం సానుకూలంగా స్పందించారని రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న సంఘటిత సంఘటతంగా కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తూరు పూర్ణయ్య, ఓరుగంటి వెంకన్న, శ్రీనయ్య, రెడ్డి రంగారావు, కార్మికులు వి రాముడు ఎం రామారావు వీరయ్య, నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

పైలాన్ నిర్మాణ పనులు, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క



ములుగు జిల్లా ఆగష్టు13(మీడియా టుడే)

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.ములుగు జిల్లాలో ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కి ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పైలాన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.అనంతరం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.అనంతరం పాత్రికేయులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి ఎనిముల రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నాశే సమయంలో మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.అనంతరం వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిని గతంలోఅమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ములుగు జిల్లా కేంద్రం నకు చేరుకుని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా మూడు విడతల్లో సుమారు రూ.16 వేల కోట్లతో చేపట్టనున్న హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించిన అభివృద్ధి పనుల పైలాన్‌ను గట్టమ్మ సమీపంలో ఆవిష్కరిస్తారని తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో పెద్ద ఎత్తున రహదారి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి నూతన కలెక్టరేట్‌కు చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసే సభలో ప్రజలు, అభిమానులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ములుగు నియోజకవర్గ, జిల్లా ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాలువ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం

మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 13

:భువనగిరి నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ బునాదిగాని కాలువపై చేపట్టిన కొత్త బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తికావడంతో, బీబీనగర్ మండల పరిధిలోని మక్త అనంతారం వద్ద బునాదిగాని కాలువ నీటిని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం విడుదల చేశారు.బునాదిగాని కాలువపై బాక్స్ కల్వర్టుల నిర్మాణం పూర్తికావడంతో కాలువలో నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగి, నీటిని సాఫీగా తరలించేందుకు మార్గం సుగమమైంది.దీంతో కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి విషయంలో మరింత ప్రయోజనం చేకూరనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రైతులకు సాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలువల అభివృద్ధి, ఆధునీకరణ, అవసరమైన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని అన్నారు.బునాదిగాని కాలువ పరిధిలో నీటి ప్రవాహానికి ఇబ్బందులు కలిగించే ప్రాంతాలను గుర్తించి,వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే కొత్త బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులను పూర్తి చేసి,కాలువ నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు.కాలువ ద్వారా విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు సక్రమంగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.నీటి ప్రవాహంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ నియోజకవర్గ అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ, కాలువల ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగిం చుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పొట్లోల శ్యామ్ గౌడ్, సీనియర్ నాయకులు పంజాలరామాం జనేయులు,గోలి పింగల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్, పిఏసిఎస్ డైరెక్టర్లు, మండలనాయకులు, సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, ఈ ఈ శైలేందర్, డి ఈ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ సిబ్బంది దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరం

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో 8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన ఇండోర్ షటిల్ కోర్టును జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మరియు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు పోలీసు సిబ్బందితో కలిసి నూతన కోర్టులో బ్యాడ్మింటన్ ఆడి కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు రాత్రి పగలు పనిచేస్తూ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నరని అన్నారు. శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు క్రీడల ద్వారా శారీరక ఫిట్నెస్ తో పాటు ఉల్లాసం ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది క్రీడలను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటే విధుల్లో మరింత సమర్థవంతంగా పనిచేయగలరని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ రాత్రింబవళ్లు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు ఎంత ఉపయోగాలుగా ఉంటాయని శారీరిక దృఢత్వం తో పాటు మానసిక ఒత్తిడిని కూడా తగ్గించుకోవచ్చు అని అన్నారు. షటిల్ కోర్టు ఏర్పాటుకు సహకరించిన కలెక్టర్ రెవెన్యూ అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన ఒక కలెక్టర్ బి. చెన్నయ్య, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యువత దేశభక్తి స్ఫూర్తి అభినందనీయం

ఎమ్మెల్యే ఏలేటి నిర్మల్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



నిర్మల్ పట్టణం: (మీడియా టుడే) ఆగష్టు 13-2026

యువతలో కనిపిస్తున్న దేశభక్తి, ఉత్సాహం దేశ ప్రగతికి ఆశాజనకమని, భారత్ ప్రపంచంలో విశ్వగురుగా ఎదగడం ఖాయమని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్మల్‌లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్, అంబేద్కర్ చౌక్, పాత బస్టాండ్ మీదుగా వివేక్ చౌక్ వరకు సాగింది. పాఠశాల, కళాశాలల విద్యార్థులు, యువత, దేశభక్తులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలు చేతబూని ‘భారత్ మాతాకీ జై’, ‘వందేమాతరం’ నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా ముందుకు సాగారు.ర్యాలీ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాలకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం, ధర్మం కోసం యువత కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. యువతలో దేశభక్తి భావన మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. ‘వందేమాతరం’ గీతానికి దేశవ్యాప్తంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానిదేనని తెలిపారు.యువత చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం యువతతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితేష్ రాథోడ్, నాయకులు రావుల రాంనాథ్, భూమయ్య, ప్రవంతి రెడ్డి, తక్కల రమణ రెడ్డి, కరిపే విలాస్, మెడిసెమ్మ రాజు, రాజేశ్వర్ రెడ్డి, దీజీవీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు, పట్టణ బీజేపీ కౌన్సిలర్లు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు

హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ సత్యనారాయణ

ప్రత్యేక తనిఖీల్లో 2.5 కిలోల గంజాయి స్వాధీనం -ఇద్దరు నిందితుల అరెస్ట్



యాచారం, ఆగస్టు13(మీడియా టుడే):
మీర్‌ఖాన్‌పేట్ గ్రామ శివారులోని ఏల్లమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ సీఐ బి. సత్యనారాయణ తెలిపారు.నిందితుల వద్ద నుంచి గంజాయితో పాటు 50 చిన్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గంజాయిని విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు విచారణలో వెల్లడైందన్నారు.ఈ ఘటనపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో ఎస్సై లు సునీల్ కుమార్, జి. సైదులు పాల్గొన్నారు

పవిత్ర ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో వరుణ యాగం నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 13):
శ్రీశైలం ఉత్తర ద్వారంగా వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రంగా భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది.నల్లమల అడవుల మధ్య, ప్రకృతి రమణీయతతో కొలువై ఉన్న ఉమామహేశ్వరం క్షేత్రానికి విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది.ఈ పవిత్ర పుణ్యక్షేత్రంలోగురువారం ఉదయం టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులుమహా వరుణ యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు సస్యశ్యామలంగా వర్ధిల్లాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ యాగాన్ని నిర్వహించారు.ఈ మహా వరుణయాగానికి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బిరం మాధవరెడ్డి, పాలకమండలి సభ్యులు మహా వరుణ యాగం ఏర్పాట్లను చేశారు.నల్లమల అచ్చంపేటకు ఆధ్యాత్మిక వైభవాన్ని చాటే శ్రీ ఉమామహేశ్వరం...భక్తి, ప్రకృతి, ఆధ్యాత్మికతల సంగమమైన మహా పుణ్యక్షేత్రం.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బీరశీ మాధవరెడ్డి, పాలకమండలి సభ్యులు, వేద పండితులు, ఆలయ అర్చకులు, భక్తులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో రూ.36 లక్షల డబుల్ లైన్ బ్రిడ్జి రోడ్డు ప్రారంభం

సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 13.



రూ.5 లక్షల సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన.మున్సిపల్ కౌన్సిలర్ కోడి నాగరాజు 11వ వార్డు పిల్లలమర్రి ప్రజల కోసం రూ.36 లక్షల వ్యయంతో రాడవీ నిధుల ద్వారా నిర్మించనున్న ణూ=దీ డబుల్ లైన్ బ్రిడ్జ్ రోడ్డును ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ మెరిశెట్టి నివేదిత లక్షాది మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ప్రారంభించారు. అదేవిధంగా రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ, పిల్లలమర్రి అభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎడ్ల గంగాభవాని, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, 11వ వార్డు అధ్యక్షుడు చందా సైదులు, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ లాల్, దేవాలయ చైర్మన్ కొండ వెంకన్న, నాయకులు చింత సైదులు, చిలుక ఆనంద్, లంజపెల్లి సురేష్, చేరుకుపల్లి సంజీవ, కృష్ణయ్య, మంగపండ్ల మల్లేష్, బట్టు నాగరాజు, సురారపు సైదులు, రాపర్తి శంకర్, పోకల ఉపేందర్, కిట్టు, ముదిరాజ్ సంఘం నాయకులు తుటిపల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

TMC అనిత గారి ఆధ్వర్యంలో RPలకు కొత్త గ్రూపుల ఏర్పాటు,



నారాయణఖేడ్: పురపాలక సంఘం నారాయణఖేడ్ మున్సిపాలిటీ మెప్మా విభాగం ఆధ్వర్యంలో, గౌరవ మునిసిపల్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ పట్టణ సమాఖ్యలోని TMC బి. అనిత గారి ఆధ్వర్యంలో క్రాలకు కొత్త గ్రూపుల ఏర్పాటు, బ్యాంకు రుణాలు, వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాల మంజూరు, PM SVANidhi పథకం తదితర అంశాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ మునిసిపల్ కమిషనర్ వి. ప్రశాంతి గారు మాట్లాడుతూ, మహిళలు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. తీసుకున్న బ్యాంకు రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా మరిన్ని రుణాలు పొందుతూ తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని తెలిపారు.అలాగే వీధి వ్యాపారులు ర్రావీ ర్రాహ్మాచీఱఎష్ట్రఱ పథకం ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వి. ప్రశాంతి గారు, మున్సిపల్ మెప్మా ఎవీజ బి. అనిత గారు, పట్టణ సమాఖ్య క్రాలు, రాదీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.--- పురపాలక సంఘం, నారాయణఖేడ్‌మెప్మా విభాగం

గురిజాల గోపి ఆధ్వర్యంలో రేణుక చౌదరి జన్మదిన వేడుకలు

- సేవా కార్యక్రమాలతో ఘనంగా వేడుకలు



మణుగూరు,ఆగష్టు13(మీడియా టుడే):
రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మణుగూరు మండలంలో రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ ఆధ్వర్యంలో సంతోష్‌నగర్‌లోని శ్రీ విద్యాభ్యాస ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్‌లో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు భోజనం అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి మాట్లాడుతూ రేణుక చౌదరి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఆమె సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు అదేవిధంగా శ్రీ సత్యసాయి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల పాఠశాలను సందర్శించి అన్నదానం నిర్వహించారు. ఉడతనేని నగర్‌లోని అమ్మ--నాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం అందించారు.రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు, వృద్ధులతో జన్మదిన వేడుకలను పంచుకోవడం సంతృప్తినిచ్చిందన్నారు. నిరుపేదలు, బలహీన వర్గాలు, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మండలి ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, ట్రెజరర్ ఎండి షబానా, నాయకులు కోరి శ్యామల, దేరంగుల సుజాత, కన్నపురం వసంత, బాడిశ పార్వతి, కాంగ్రెస్ నాయకులు ఎండి షరీఫ్, వెంకటాచారి, మాధవరెడ్డి, యువజన నాయకులు గురిజాల సందీప్, గురిజాల సాయి కిషన్ నాయక్, హేమంత్, సనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, పంద్రాగస్టు వేడుక ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

నిజామాబాదు ఆగష్టు 13 (మీడియా టుడే ప్రతినిధి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ నెల 15న సంగారెడ్డిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనుండగా, జిల్లా స్థాయిలో నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సలహాదారులు, ఎం.పీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, రేషన్ కార్డు లు కలిగిన లబ్దిదారులు హాజరు కానున్న దృష్ట్యా, పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. వేదికను అందంగా ముస్తాబు చేయాలని, ప్రోటోకాల్ ను అనుసరిస్తూ ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా గందరగోళానికి తావు లేకుండా ముందస్తుగానే పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ వంటి అన్ని ఏర్పాట్లు చక్కబెట్టుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు బాధ్యతలు పురమాయించారు. అలాగే, ఈ నెల 15న ఉదయం వేళలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కూడా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా తెలిపేలా ముఖ్య అతిథి ప్రసంగం నివేదిక ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను, శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సత్కరించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు వేడుకలను వీక్షించేందుకు వీలుగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని అన్నారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టం, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక, వైద్య సేవలు తదితర అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, సీ.పీ.ఓ కిషన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సీ ఎస్టీ న్యాయవాదిని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించాలి



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 13)
జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన అర్హత, అనుభవం కలిగిన న్యాయవాదులను జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించ చబడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్లను కలిసి వినతిపత్రాన్ని అందజేశారూ ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ. గద్వాల ప్రాంతం జిల్లా ఏర్పడినప్పటి నుంచి, అలాగే గత సుమారు 50 సంవత్సరాలుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన అర్హత కలిగిన న్యాయవాదులకు అవకాశం లభించలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన అనేక మంది న్యాయవాదులు న్యాయవాద వృత్తిలో విశేష అనుభవం కలిగి ఉన్నారని అన్నారు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవి అత్యంత కీలకమైన బాధ్యతతో కూడుకున్నదని, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక న్యాయాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో అర్హత, అనుభవం కలిగిన న్యాయవాదుల్లో ఒకరికి ఈ పదవిని కేటాయించాలని కోరారు ఎస్సీ,ఎస్టీ సమాజానికి చెందిన అర్హత కలిగిన న్యాయవాదిని జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించేలా ముఖ్యమంత్రి, న్యాయశాఖ మంత్రి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, న్యాయమైన నిర్ణయం తీసుకునేలా సహకరించాలని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌లను కోరారు ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్.ఆనంద్ జి.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలనిసిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి, పిలుపునిచ్చారు.ఆగస్టు 6 నుండి 14 వరకు జరిగే పాదయాత్ర ప్రచార యాత్రలను ద్వారా ప్రజలను చైతన్య పరచడానికి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా 7వ, రోజు నాగర్‌కర్నూల్ మండలం దేశి ఇటిక్యాల, పెద్దముదునూరు, చందుపట్ల, గన్యాగుల, నర్సాయిపల్లి, ఈ యాత్ర కొనసాగుతున్నది, పెద్దముదునూరు గ్రామంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనందు జి, హాజరయ్యారు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ సంయుక్తంగా కలిసి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా వ్యతిరేక విధానాలను నివసిస్తూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు పాదయాత్ర, ప్రచార యాత్రల ద్వారా పల్లె పల్లె తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుని, నిత్యవసర ధరలు తగ్గించాలని, ఎన్డీఏ బిజెపి కేంద్ర ప్రభుత్వం పాలన అంతం కావాలని, మార్పు రావాలని, భారతదేశ మొత్తం తిరిగి పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్ మంచి నూనె ధరలు పెంచిన ధరలను పాదయాత్ర ప్రజాయాత్ర తగ్గించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు, సిపిఐ నాగర్ కర్నూల్ మండల నాయకులు కొత్త రామస్వామి, కోట్ర ఆంజనేయులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు తన్నీరు మల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మాడుగుల నరసింహ కాజమైనదిన్, రామేశ్వరమ్మ, దేవమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు



వాహనాల బహిరంగ వేలం.. ప్రభుత్వానికి రూ.93,560 ఆదాయం



మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఆగస్టు 13)
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి పి. కరంచంద్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ వేలంలో వాహనాల విక్రయం ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ.93,560 ఆదాయం సమకూరింది.వాహనాల అమ్మకం ద్వారా రూ.79,700, జీఎస్టీ రూపంలో రూ.13,860 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. గూడూరు, చెన్నారావుపేట, నెక్కొండ, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది వేలంలో పాల్గొన్నారు.అధికారుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించిన బహిరంగ వేలం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమానికి సహకరించిన పత్రికా మిత్రులు, ప్రజలకు ఎక్సైజ్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి. కరంచంద్, గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. భిక్షపతి, ఎస్సై రాజేశ్వరితో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు

మెదక్ ఆర్డీవో రమాదేవి

ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అధికారులను ఆదేశించారు.



మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 13

గురువారం మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను సందర్శించిన ఆర్డీవో.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలు నిర్వహించనున్న ప్రదేశంలో వేదిక, పరేడ్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్ తదితర ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆర్డీవో సూచించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ నవీన్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ ఎమ్మెల్యే కుమార్తె వివాహ విందుకు సీఎం రేవంత్ రెడ్డి

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 13



జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారి కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఏ. రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఆగస్టు 16, 2026న ఉదయం 9 గంటలకు బిచ్కుందలోని ణదీలో వివాహ విందు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ శుభకార్యానికి పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని పిట్లం మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, కృష్ణారెడ్డి, చింతాల సాయిరెడ్డి, పిట్లం సర్పంచ్ కుమ్మరి శేఖర్, PACS చైర్మన్ శపథం రెడ్డి, నాగిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.అలాగే మాజీ వార్డు మెంబర్ విభూతి కాశిరాం గారిని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు స్వాగతం పలికారు.

ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 13



రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. జిల్లాలోని పంటల వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆగస్టు , సెప్టెంబర్ మాసాలలో ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని, వరి పంటను సాగు చేస్తున్న రైతులు వరి సాగు కోసం ఎక్కువ నీరు అవసరం అవుతుందని, ఆగస్టు సెప్టెంబర్ మాసాల్లో వర్షాలు తగ్గడం వల్ల వరి పంటలు ఎండిపోయే అవకాశం ఉందని, పంటలు ఎండిపోవడం వల్ల దిగుబడి తగ్గి రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులపై వ్యవసాయ అధికారులు గ్రామాల్లోని గ్రామ సర్పంచులకు, రైతులకు ఆరుతడి పంటలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, విస్తరణ అధికారుల తదితరులు పాల్గొన్నారు.

సాపెవార్ కిష్టయ్యను సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నిర్మల్ జిల్లా ఆగస్టు 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సాపెవార్ కిష్టయ్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం ముధోల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నూతన మండల అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ నేపధ్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నందుకుమార్, సాయిచందు, కత్తి బాబు, ప్రవీణ్ రాచర్ల తదితరులు సాపెవార్ కిష్టయ్యకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కిష్టయ్య నాయకత్వంలో ముధోల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు దళిత, బహుజన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నూతన కమిటీ పనిచేయాలని కోరారు.అనంతరం సాపెవార్ కిష్టయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి, తనకు మద్దతుగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, ప్రజా సంఘాలను సమన్వయం చేసుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.దళిత, వెనుకబడిన వర్గాల అభివృద్ధితో పాటు స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కిష్టయ్య హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ కాలనీలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

స్థానికుల సమస్యపై వెంటనే స్పందించిన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)

విద్యుత్ అధికారులతో సమన్వయం చేసి ప్రమాదకర లైన్ మార్పు

ఉప్పల్, ఆగస్టు 13(మీడియా టుడే ప్రతినిధి): బీరప్పగడ్డ డివిజన్‌లోని సీతారామ కాలనీలో ఇళ్లకు అత్యంత సమీపంగా ఉన్న విద్యుత్ వైర్లు, స్తంభం సమస్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) చొరవతో పరిష్కారం లభించింది. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగానే స్పందించి, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం, మార్గదర్శకత్వంతో విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి అవసరమైన అనుమతులు, మంజూరీలు పొందారు. అనంతరం ఇళ్లకు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్‌ను తొలగించి, స్తంభానికి కొత్త యాంగిల్ ఏర్పాటు చేయడంతో పాటు కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా లైన్‌ను సురక్షితంగా మార్చారు. దీంతో సీతారామ కాలనీ వాసులు చాలా కాలంగా ఎదుర్కొం టున్న సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు విద్యుత్ వైర్ల కారణంగా భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం కూడా తగ్గిందని స్థానికులు తెలిపారు.



ప్రజల సమస్యే ప్రాధాన్యం

ఈ సందర్భంగా సీతారామ కాలనీ ప్రెసిడెంట్ గూడూరు రమేష్ గౌడ్‌తో పాటు కాలనీ వాసులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)ను అభినందించారు. సమస్యను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ.. “ప్రజలు తమ సమస్యను నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించడం నా బాధ్యత. ప్రజల భద్రత, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను” అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రజల మధ్య పనిచేస్తోందని తెలిపారు. స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవి పరిష్కారమయ్యే వరకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీతారామ కాలనీ ప్రెసిడెంట్ గూడూరు రమేష్ గౌడ్‌తో పాటు కాలనీ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

గంగారం గ్రామపంచాయతీలో ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశం

ప్రతి పేద కుటుంబానికి ఇంద్రమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం -- కేఎల్ఆర్

బాలాపూర్ (మీడియాటుడే న్యూస్), ఆగష్టు 13 మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని మంకాల పెంటమ్మ, మంకాల ఇంద్రమ్మలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశం, రిబ్బన్ కట్టింగ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేఎల్ఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటిని అందించేందుకు కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఇంద్రమ్మ ఇల్లు లేని గ్రామం ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.
ప్రతి అర్హత కలిగిన పేద కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంద్రమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గంగారం గ్రామపంచాయతీని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని కేఎల్ఆర్ తెలిపారు.గ్రామ సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా ఇంద్రమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన పేద కుటుంబాలు వినియోగించ ుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు ఎం. మోహన్ నాయక్, ఎం. రవి, ఎం. దేవా శ్రీనివాస్, కేతావత్ రాజు,



మంకాల పెంటమ్మ, మంకాల నరసింహతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీరంగూడ దేవాలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు

ఆగస్టు 13 నుంచి సెప్టెంబర్ 11 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అమీన్పూర్,ఆగస్టు 13 (మీడియా టుడే): సంగారెడ్డి జిల్లా బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆగస్టు 13 నుంచి సెప్టెంబర్ 11 వరకు పలు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, దేవాదాయ శాఖ ఈవో దేవనాదం తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. శ్రావణమాసం సందర్భంగా ప్రతి మంగళవారం, శుక్రవారం ఉదయం 9 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం రుద్రహోమంతో పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక చండీహోమం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 6న ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఉదయం స్వామివారికి విశేష అభిషేకం, సాయంత్రం 6 గంటలకు పల్లకీసేవ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 8న త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకం, సెప్టెంబర్ 10న మాస శివరాత్రి సందర్భంగా ఉదయం 9 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే ఆగస్టు 23, సెప్టెంబర్ 7న ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జనాభా లెక్కలతోనే సరైన అభివృద్ధి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 13

జనగణన-2027 సన్నాహకాల్లో భాగంగా రూపొందిస్తున్న జిల్లా జనాభా లెక్కల హ్యాండ్‌బుక్ అత్యంత ప్రామాణికమైన సమాచార పత్రంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులతో జిల్లా జనాభా లెక్కల హ్యాండ్‌బుక్ తయారీపై గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధమైన భవిష్యత్ అభివృద్ధికి జనాభా లెక్కలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లోని ప్రతి రంగానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి, ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.జనగణన-2027 సన్నాహకాల్లో భాగంగా మున్సిపల్, విద్య, వైద్య ఆరోగ్య, హౌసింగ్, ఆర్‌అండ్‌బీ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల వారీగా జనాభా వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు, మౌలిక వసతులు, విద్య, వైద్యం, పౌర సౌకర్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. డిజిటల్ యాప్‌లు లేదా వెబ్ పోర్టల్స్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి, ఖచ్చితమైన డేటాను సిద్ధం చేయాలని ఆదేశించారు.అలాగే రెవెన్యూ గ్రామాల స్థాయిలో సంబంధిత అధికారుల ద్వారా పర్యవేక్షణ చేపట్టి, జనాభా లెక్కల హ్యాండ్‌బుక్‌లో పొందుపరిచే ప్రతి అంశం వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ గూగుల్ మీట్ సమావేశంలో డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, ఆర్డీవోలు రమాదేవి, రామకృష్ణ, బవయ్య, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలికను ప్రేమ పేరుతో వేధించిన నిందితుడికి రెండేళ్ల జైలు, రూ.20 వేల జరిమానా

సాక్ష్యాధారాలతో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను, సిబ్బందిని

అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 13

పదో తరగతి చదువుతున్న బాలికను ప్రేమించాలంటూ వెంటపడి వేధింపులకు గురిచేసిన నిందితుడికి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.నరేష్ (27) అనే వ్యక్తి పదో తరగతి చదువుతున్న బాలికను ప్రేమించాలంటూ వెంటపడుతూ వేధింపులకు గురిచేస్తున్నాడని కుటుంబ సభ్యులు వెల్దుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వెల్దుర్తి ఎస్ఐ మధుసూదన్ గౌడ్ జూలై 2022లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో సమర్పించారు.కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించగా, లీగల్ అడ్వైజర్ శ్వేత బాధిత బాలిక సాక్ష్యం చెప్పడంలో సహకరించారు. పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన జిల్లా ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడు నరేష్‌కు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణగౌడ్, సీడీఓ ప్రవీణ్ సహకరించారని ఎస్పీ తెలిపారు. సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.బాలికలు, మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

బాధితులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా వేధింపులపై వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

రసాయనక ఎరువుల యాప్, డిజిటల్ క్రాప్ సర్వేపై రైతులకు అవగాహన



మీడియా టుడే కామారెడ్డి జిల్లాపిట్లం ఆగస్టు 13

పిట్లం మండలం పారేడ్‌పల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ ఆధ్వర్యంలో రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఫర్టిలైజర్ యాప్, డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంట నమోదు, ఆయిల్‌పామ్ సాగు, నీటి గుంతలు, ఫామ్‌పాండ్‌ల నిర్మాణం తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అభ్యుదయ రైతులు, రైతులు పాల్గొని వ్యవసాయ సంబంధిత అంశాలపై అవగాహన పొందారు.

ఇల్లంతకుంటలో కన్నుల పండుగగా హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే, ఆగస్టు 13

గురువారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున ఇల్లంతకుంట మండల ప్రజలు నిర్వహించడం జరిగింది. దేశంలోని ప్రజలకు హక్కులు ఎలాగైతే ఉన్నాయో హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని భారత రాజ్యాంగాన్ని,జాతీయ పతాకాన్ని,జాతీయ గీతాన్ని గౌరవించాలన్న భావన ప్రతి పౌరుడిలో రావాలని దేశం కోసం బార్డర్ లో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న ఒక జవాను వలె ప్రతి పౌరుడు మారాలని నేడు త్రివర్ణ పతాక బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మండల యువకులు,ప్రజలు, దేశభక్తులు, పాల్గొన్నారు

విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ



కోస్గిమీడియా టుడే ఆగస్టు 13:

కోస్గి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని నరేందర్ ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వార్డు కౌన్సిలర్లు తుడుం శ్రీనివాస్, మాస్టర్ శ్రీనివాస్, కూర శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాన కేంద్రం భవన నిర్మాణం నిలిచిపోయిన పనులను వెంటనే చేపట్టాలి



సూర్యాపేట మీడియాటుడే. స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 13.

ఎస్సీ రిజర్వేషన్లు అమలులో రోస్టర్ పాయింట్స్ సువరించాలి.సూర్యాపేట జిల్లాకు ఎస్సీ, ఎస్టీ రివ్యూ మీటింగ్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలెక్టర్ కార్యాలయం లొ జరిగిన సమావేశంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, పూర్వ సీనియర్ న్యాయవాదులు తల్లమల్ల హస్సన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాన కేంద్ర భవనిర్మాణం వెంటనే చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలను మరియు ఎస్సీ ఎస్టీ కాలనీలలో సీసీ రోడ్లు, సిసి డ్రైనేజీలు ఏర్పాటు చేయడం కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని, ఎస్సీ రిజర్వేషన్లు అమలులో రోస్టర్ పాయింట్స్ ను సవరించాలని ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోలేద్దు వినయ్, రాష్ట్ర నాయకులు సల్వాది మల్లయ్య, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి దేవయ్య, గాజుల నరసయ్య, కాశమల్లవెంకట నరసయ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులు--రక్షణకు న్యాయ అవగాహన అవసరం



గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 13)

జాతీయ న్యాయ సేవా సంస్థ (చీూూూూ) అమలు చేస్తున్న విద్యార్థుల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా న్యాయ సేవా సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో నేడు జడ్.పి.హెచ్.ఎస్. డి. అమరవాయి గ్రామం, మల్దకల్ మండలంలో ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించరూఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు వారి హక్కులు, రక్షణకు సంబంధించిన చట్టాలు, చీూూూూ ద్వారా అందించే ఉచిత న్యాయ సేవలు విద్యార్థుల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.మొబైల్ లోక్ అదాలత్ ఉచిత న్యాయ సేవల బస్సు ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దృశ్య ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు పోక్సో చట్టం--2012, బాల్య వివాహాల నిషేధ చట్టం--2006, బాల కార్మికుల నిషేధం, విద్యా హక్కు చట్టం--2009, జువెనైల్ జస్టిస్ చట్టం--2015 తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి సురక్షితమైన, హింస రహిత వాతావరణంలో జీవించే హక్కు కలిగి ఉన్నారని, విద్యార్థులపై శారీరక, మానసిక లేదా లైంగిక వేధింపులు జరిగినప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియా, ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ వేధింపులు మరియు డిజిటల్ బ్లాక్‌మెయిల్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం మల్దకల్ మండలం, పెద్దపల్లి గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో మరో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొబైల్ లోక్ అదాలత్ ఉచిత న్యాయ సేవల బస్సు ద్వారా దృశ్య ప్రదర్శనలతో గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సేవలు, న్యాయ సహాయం పొందే విధానం, లోక్ అదాలత్ ద్వారా వివాదాల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలపై అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ న్యాయ సహాయానికి దూరం కాకూడదని. వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. నరేష్, ణజూ కౌన్సిలర్ శ్రీ సురేష్, చైల్డ్‌లైన్ కౌన్సిలర్ శ్రీ జయన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పెద్దపల్లి గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

అరుణావర్ణమైన ఖమ్మం పురవీధులు

-పలు డివిజన్లలో సిపిఐ పాదయాత్ర - జడ్పి సెంటర్ నుండి మహాప్రదర్శన

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం పురవీధులు గురువారం ఎరుపెక్కాయి. మోడి విధానాలను నిరసిస్తూ, రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్పోరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో సిపిఐ పాదయాత్ర నిర్వహించింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలోని బృందం రోటరీనగర్ సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమై రోటరీ నగర్, ఇందిరానగర్ ద్వారా జెడ్పి సెంటర్ కు చేరుకున్నది. జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేతృత్వంలో నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమై పాదయాత్ర కాల్వఒడ్డు, గాంధీ చౌక్, కమాన్ బజార్ పాత మున్సిపాలిటీ, శుక్రవారపు పేట మీదుగా జడ్పి సెంటర్ కు చేరుకున్నది. జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి నేతృత్వంలో అల్లీపురం క్రాస్రోడ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన సంబానీనగర్, ముస్తాఫానగర్, బోనకల్ రోడ్డు మీదుగా జడ్పి సెంటర్ కు చేరుకొని, అక్కడి నుండి మహాప్రదర్శన ప్రారంభమైంది. వందలామంది డప్పు కొలాట దళాలు ముందు నడవగా ఎర్రదండు వైరారోడ్ లో కదం తొక్కింది. పాతబస్టాండ్, మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. పాదయాత్రకు పలువురు సంఘీభావం తెలిపారు. మమత ఆసుపత్రి వద్ద డాక్టర్ బాగం కిషన్ రావు సిహెచ్ సత్యనారాయణరెడ్డి పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి సత్కరించారు. వైరా రోడ్లో డాక్టర్ గోర్కి ఆసుపత్రి సిబ్బంది ఏలూరి కృష్ణప్రసాద్ నేతృత్వంలో పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. జమ్మిబండ సమీపంలో గల పోటు ప్రసాద్ స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని జమ్ముల జితేందర్ రెడ్డి ఆవిష్కరించగా, షేక్ జానిమియా, కొండపర్తి గోవిందరావు, బిజి క్లైమెంట్, మల్లేష్, వరద నరసింహారావు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



అర్హులైన ప్రతి ఒక్కరూ చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే . సునీతారెడ్డి



కౌడిపల్లి.. ఆగస్టు..13 (మీడియా టుడే)

కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో డీఎల్‌పీవో సురేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు, లూజ్ వైరింగ్, పోల్టేజీ హెచ్చుతగ్గులపై అధికారులను ప్రశ్నించారు.రైతులు ఎరువుల కోసం ఫర్టిలైజర్ యాప్‌ల ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కొనుగోలును సులభతరం చేయాలని, పాత విధానంలోనే షాపుల ద్వారా ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని అన్నారు. సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వచ్చే సమావేశం వరకు పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సర్వసభ్య సమావేశాలకు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని, గైర్హాజరయ్యే శాఖల అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు. అవసరమైతే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు.ఫర్టిలైజర్ యాప్‌ల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. చదువుకోని రైతులు యాప్‌లను ఎలా నిర్వహించగలరని ప్రశ్నిస్తూ, ఎరువుల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా చూడాలని అన్నారు.గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా యూఎల్‌సీసీ కార్యక్రమాన్ని రిజిస్టర్ చేసుకోవాలని సర్పంచులకు సూచించారు. భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, కొత్త భవనాల మంజూరు కోసం ఇప్పటికే ఉన్నతాధికారులను కలిసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే కొత్త భవనాల మంజూరుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను త్వరగా విడుదల చేయాలని, కొత్త ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన మొరం, మట్టి విషయంలో అధికారులు అనుమతులు ఇవ్వాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మండలంలో కొత్తగా బీటీ రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ కార్యాలయాలు నిర్మాణ దశలో ఉన్నాయని, అవసరమైన చోట కొత్త భవనాల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సమావేశం అనంతరం తొలిసారిగా సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సునీతారెడ్డిని సర్పంచులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణ, పీఆర్ డిప్యూటీ ఈఈ అమరేశ్వర్, హౌసింగ్ డీఈ ప్రభు, ఏవో స్వప్న జాదవ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర

కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం

సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్

ఇలంతకుంట మండల రిపోర్టర్
మీడియా టుడే , ఆగస్టు :

గురువారం రోజు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మంద అనిల్ కుమార్, సావనపెల్లి మల్లేశం ఆధ్వర్యంలో పొత్తూర్ బ్రిడ్జ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రజా చైతన్య ప్రచార పాదయాత్ర నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద సుదర్శన్ మాట్లాడుతూ... ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచారం పాదయాత్రలకు సిపిఐ పిలుపునిచ్చింది. ఈ పాదయాత్రలు 2026 సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబోయే "బద్లావ్ జరూరీ హై" (మార్పు అత్యవసరం) ర్యాలీలతో ముగుస్తాయి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు ఈ పాదయాత్రలను సెప్టెంబర్ 1న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి. సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలి. అలాగే పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలి. ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలి. మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించాలి అన్నారు. బ్యాలెట్ పేపరు పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అలాగే దళిత ఆదివాసీలపై దాడులను నిలిపివేయాలి. మహిళలలకు రక్షణ కల్పించాలి. నేడు భారతదేశంలో ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశబ్దం క్రమంగా ఆందోళన నిరషా మరియు పెరుగుతున్న కష్టాలకు దారి తీసింది ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి ఉపాధి సంక్షేమం సుపరిపాలన మరియు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేనీ ద్రవ్యోల్బణం ధరల పరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంచించుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు ప్రభుత్వం సామాజిక లను ఉద్రిక్తతలను ఏరుకుంటుంది అయినప్పటికీ మోదీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలని కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాల వైపునకు మళ్లిస్తున్నారు సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారు మత విద్వేషాలతో యువతను ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాలం గడుపుతున్న పరిస్థితి ఉందన్నారు. మొన్నటికి మొన్న నీటి పరీక్ష పేపర్ లీకుతో దేశమంతటా విద్యార్థులు ఆందోళనలతో జంతర్ మంతర్ వద్ద విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని అలుపెరుగని పోరాటాలు చేస్తున్న విద్యార్థులపై దాడులు లాటి చార్జీలతో భయభ్రాంతులకు గురిచేసిన ప్రభుత్వానికి భవిష్యత్తులో తగిన గుణపాఠం



ఈ దేశ ప్రజలు మహిళలు యువత విద్యార్థులు బుద్ధి చెప్తారని తెలియజేశారు. అలాగే భారత రాజ్యాంగాన్ని మార్చడం కొరకు మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాను ఈ సందర్భంగా తెలియజేశారు. దేశ ప్రజలకు అన్యాయం చేస్తే వామపక్ష పార్టీలుగా పోరాటంలో ముందుండి కొట్లాటకు సిద్ధపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు భూంపెల్లి భూమిరెడ్డి, కాదురు మొండయ్య, పెండెల అధిత్య, గుంటి బక్కయ్య, గుంటి తిరుపతి, రాజయ్య, దొమ్మరి కనకయ్య, కోల వెంకటయ్య, గొట్లముక్కుల రాజయ్య, చిగుర్ల అనీల్, తోట్ల రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 14న "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ పిలుపు



నిజామాబాదుఆగస్టు 13 (మీడియా టుడే ప్రతినిధి):
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇందూరులో 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీ–అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి పిలుపునిచ్చారు.80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, దేశభక్తిని చాటిచెప్పే దిశగా ఇందూర్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 14, 2026 "'హర్ ఘర్ తిరంగా"' ర్యాలీని ఘనంగా నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ ర్యాలీ రేపు ఉదయం 09:30 గంటలకు ఆర్.ఆర్. చౌరస్తాలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద ప్రారంభమై, గాంధీ చౌక్ వరకు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా ఇందూర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అర్వింద్ ధర్మపురి, ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి , పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి ప్రవంతి రెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు.దేశభక్తిని , జాతీయ సమైక్యతను పెంపొందించే ఈ ప్రతిష్టాత్మక 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువతీ యువకులు, మహిళలు, విద్యార్థులు, పార్టీ శ్రేయోభిలాషులు మరియు దేశభక్తులందరూ ముప్పన్నెల జాతీయ జెండాలు చేతబూని అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.

ఉట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో భోజన ప్లేట్లు, పండ్లు పంపిణీ



మిర్యాలగూడ, ఆగష్టు 13 (మీడియా టుడే):
మిర్యాలగూడ పట్టణ పరిధి ఉట్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ మేడ సురేందర్ రెడ్డి, సుచరిత దంపతుల సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవి, కుమారుడు సాయి ప్రసన్న రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ అభివృద్ధికి మానుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పక చేయడం జరుగుతుందని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. దాత మేడ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారుడు సాయి ప్రసన్నారెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమా, గ్రామ కార్యదర్శి రాధ, వార్డు సభ్యులు జానయ్య, అయోధ్య, లక్ష్మమ్మ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బట్టు వెంకన్న, షాబుద్దీన్, బొంగరాల కిరణ్, మేడ వెంకటరెడ్డి, సంజీవ, ప్రసాద్, వీరబాబు, మేధా ఫౌండేషన్ ఫౌండర్స్ నాగరాజు, వేణు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 16న ఖమ్మంలో ఎస్ఐఓ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి



విద్యార్థులలో నైపుణ్యాలను, ఆలోచనా రహిత దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 ఆగస్టు 2026 (ఆదివారం) నాడు విద్యార్థులకు జీవితంలో నిజాయితీ, ధర్మం మరియు నమ్మకం యొక్క ప్రాముఖ్యత అనే అంశం పై వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ ఒ పట్టణ అధ్యక్షులు మతీన్ ఒక ప్రకటనలో తెలిపారు.పోటీ వివరాలు: తేదీ: 16 ఆగస్టు 2026 (ఆదివారం) సమయం: ఉదయం 10:00 గంటలకు వేదిక: ఎస్ఐఓ కార్యాలయం, అజీజ్ వీధి, ఖమ్మంఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులుగా రూ 2000, 1500 మరియు 1000రూ అదనంగా ప్రత్యేక బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుంది. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఎస్ఐఓ ఖమ్మం శాఖ కోరుతోంది.మరిన్ని వివరాలకు మరియు పేర్ల నమోదు కోసం 9912534116 సంప్రదించగలరు. చివరి తేదీ ఆగస్ట్ 15 సాయంత్రం 6 గంటల వరకు ఉందని తెలియ చేశారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం వెల్దుర్తిలో రిలే నిరాహార దీక్షలు



మెదక్ జిల్లా మీడియా టుడే వెల్దుర్తి, ఆగస్టు 13:
తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తిలోనే కొనసాగించాలనే డిమాండ్‌తో వెల్దుర్తి ప్రజల పోరాటం మరింత ఉధృతమైంది. పాఠశాలను ఇతర ప్రాంతానికి తరలించవద్దని డిమాండ్ చేస్తూ గురువారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.వెల్దుర్తి, ఏలకపల్లి గ్రామాలకు చెందిన యువకులతో పాటు వెల్దుర్తి ఉప సర్పంచ్, వెల్దుర్తి, ఏలకపల్లి సర్పంచ్‌లు దీక్షలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వెల్దుర్తి ప్రాంతానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఇతర ప్రాంతానికి తరలించకుండా ఇక్కడే కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు, ప్రాంత అభివృద్ధి, ప్రజల హక్కుల కోసం పార్టీలకు అతీతంగా గ్రామ యువత, ప్రజలు ఏకమై పోరాటం చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తిలోనే కొనసాగించే వరకు తమ ఆందోళనను విరమించేది లేదని స్పష్టం చేశారు."మన స్కూల్ -- మన హక్కు.. మన పిల్లల భవిష్యత్తు -- మన బాధ్యత.. తెలంగాణ పబ్లిక్ స్కూల్ వెల్దుర్తిలోనే ఉండాలి" అంటూ నినాదాలు చేస్తూ దీక్షను కొనసాగించారు. రిలే నిరాహార దీక్షకు రోజురోజుకూ ప్రజల మద్దతు పెరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

మాజీ డిఎస్పి నలిని ని కలిసిన గజ్వేల్ మేరు సంఘం సభ్యులు



గజ్వేల్,ఆగస్టు 13 మీడియా టూ డే
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మాజీ డిఎస్పి నలిని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నిర్వహించిన రాజశ్యామల యాగంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన గజ్వేల్ మేరు సంఘం సభ్యులు సోమ వెంకటేశం,బిస్కిన్ బాబు,కైలాసం,జగన్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో ఆర్ఎస్ఎస్ శతజయంతి యువజన సమ్మేళనం



మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, ఆగస్టు13
ఆర్ఎస్ఎస్ శతజయంతి సందర్భంగా పిట్లం ఖండ ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో సాయి ఫంక్షన్ హాల్‌లో యువజన సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమాన్ని వందేమాతరం గేయాలాపనతో ప్రారంభించి భారతమాతకు పుష్పార్చన చేశారు.ముఖ్య వక్త ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహసేవ ప్రముఖ్ శ్రీ బలపత్రి గణేష్ మాట్లాడుతూ యువత దేశాభివృద్ధికి కృషి చేయాలని, మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశం అత్యధిక యువశక్తి కలిగిన దేశమని, దేశ స్వాతంత్ర్యం, అభివృద్ధి, ఉన్నతి కోసం ఎందరో యువకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, మదన్‌లాల్ ధింగ్రా, ఖుదీరామ్ బోస్, సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద తదితర మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.భారతదేశం విశ్వగురు స్థానాన్ని చేరేందుకు ప్రతి యువకుడు తన బాధ్యతను గుర్తించి దేశ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం లో ఖండ కార్యవహ రాజగిరి మహేష్, కళాశాల ప్రముఖ్ రవికిరణ్, మోహన్, జిల్లా ప్రచార ప్రముఖ్ ఉడుగుల రాము, కార్యకర్తలు కృష్ణ ప్రసాద్, మంచి రంజిత్, హన్మాండ్లు మరియు వివిధ గ్రామాల నుండి యువకులు పాల్గొన్నారు

స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ రిహార్సల్‌ను సమీక్షించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్



మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 13
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించనున్న పరేడ్ ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సమీక్షించారు. పరేడ్ రిహార్సల్‌ను పరిశీలించిన ఆయన పోలీసు సిబ్బంది కమాండ్లకు అనుగుణంగా చేస్తున్న కదలికలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. పరేడ్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరూ పూర్తి ఉత్సాహంతో, క్రమశిక్షణతో పాల్గొనాలని సూచించారు. కవాతులో అడుగులు, టర్నింగ్‌లు, కమాండ్లకు అనుగుణంగా కదలికలు ఒకే విధంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సిబ్బంది టర్న్‌అవుట్ కూడా ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. వేడుకల్లో ఎలాంటి లోపాలకు తావులేకుండా సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు ఎస్పీ ఆదేశించారు.

నర్సంపేటలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుదాం

బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆగస్టు 13 మీడియా టుడే న్యూస్
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఆధ్వర్యంలో గురువారం "హర్ ఘర్ తిరంగా" ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ జెండా కేవలం మూడు రంగుల గుడ్డ కాదని, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలకు ప్రతీక అని అన్నారు. భగత్‌సింగ్ త్యాగం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటం, స్వామి వివేకానంద స్ఫూర్తి వంటి మహనీయుల ఆదర్శాలు జాతీయ జెండాలో ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు."హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం కేవలం బీజేపీ కార్యక్రమం కాదని, 140 కోట్ల మంది భారతీయుల కార్యక్రమమని అన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు దేశం పట్ల ప్రేమ, బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని సూచించారు.దేశ సరిహద్దుల్లో సైనికులు నిరంతరం దేశ రక్షణ కోసం కాపలా కాస్తున్నారని, వారికి గౌరవం తెలియజేసేందుకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలవాలని ఆకాంక్షించారు.ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై గర్వంగా జాతీయ జెండాను ఎగురవేసి, ఫోటోలను తీసి ఎఒఖతీ+మ్ఖుతీఅతీఖఅమ్ఖు హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్టు చేయాలని కోరారు.ఈ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్న ప్రజా ప్రభుత్వం

మొదటి ప్రాధాన్యతలో మేరు కులస్తులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం బలహీన వర్గాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి బీర్ల అయిలయ్య ప్రత్యేక ధన్యవాదాలు.ఈ పథకానికి ఆగస్టు 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు బీసీ మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ పథకంలో ముఖ్యంగా మేర కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 మంది చొప్పున మొత్తం 1,19,000 మంది మహిళలకు ఈ కుట్టు మిషన్లను అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. 100 శాతం సబ్సిడీతో ఒక్కో ఆటోమేటిక్ కుట్టు మిషన్‌కు రూ.12,000 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ పంపులు, ఇందిరా క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు తదితర కార్యక్రమాల ద్వారా ఇప్పటికే ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని, అదే విధంగా బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్ల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని బీర్ల అయిలయ్య అన్నారు. భవిష్యత్‌లో ఈ పథకాన్ని మరింత విస్తరించి మహిళలకు అదనపు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మార్నింగ్ వాక్ ద్వారా ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు:
యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మార్నింగ్ వాక్ కార్యక్రమాల ద్వారా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి కుటుంబాలను సందర్శిస్తున్నారని బీర్ల అయిలయ్య తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాలను తెలుసుకుని వారికి అర్హత ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి, దరఖాస్తులు నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల ఉచిత రక్త పరీక్షలు: తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా 30 రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని బీర్ల అయిలయ్య తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మొదటగా ఆలేరు నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని ఆయన వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.సర్ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానం: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న సర్ (ాజూవషఱుశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఅశీఅ) కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన బిఎల్ఓలు, వారికి సహకరించిన బిఎల్ఎలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా తలారి సత్యనారాయణ

వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడి



యాచారం, ఆగస్టు13(మీడియా టుడే)
మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీని జిల్లా వార్డు ఫోరం ఇంచార్జ్ గ్యార సురేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఫోరం అధ్యక్షుడిగా తలారి సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శులుగా వెంకటేష్ శంకర్, విక్రమ్,గౌరవ అధ్యక్షులుగా దశరథ్, అంజయ్య, మనోహర జంగయ్య,ఉపాధ్యక్షులుగా యూసఫ్, మహేష్, జగదీశ్వర్, సాయికుమార్, ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రవీణ్, జనరల్ సెక్రటరీలుగా వరలక్ష్మి తులసికుమార్, మహేష్, మండల కార్యదర్శులుగా జంగయ్య, శ్రావ్య, ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తలారి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని వార్డు సభ్యుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలవార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తాం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు 13

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15 2026న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఆగస్టు 15న ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని కలెక్టర్ వెల్లడించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా,ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తోందనితెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విద్యార్థులు, యువత మరియు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.

భవిత కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి: -కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 13 :





ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధన్గర్ వాడీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. భవిత కేంద్రంలో గదులు కలియ తిరుగుతూ రిజిస్టర్ పరిశీలించారు. పిల్లలు, సిబ్బంది వివరాలు, చిన్నారులకు అందిస్తున్న ఫుడ్ వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. జిల్లాలోని 16 భవిత కేంద్రాల్లో తాగునీరు వాటర్ డిస్పెన్సరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సైతం యూనిఫామ్, పుస్తకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రంలో పేరెంట్స్ వెయిటింగ్ రూమ్, ప్రత్యేక వాష్ రూమ్, ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక ప్లేట్లు, గ్లాసులు అందించాలన్నారు.ప్రతి భవిత కేంద్రంలో సరిపడా సిబ్బంది సమ్మిళిత విద్యా బోధకులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి గదులు పరిశీలించారు.అందిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారుపాఠశాలలో వృధాగా ఫర్నిచర్, బెంచీలు ఉండటంపై అసహన వ్యక్తం చేశారు. ఏర్పాట్లు చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్, బెంచీలను అవసరమైన పాఠశాలలకు తరలించాలని ఆదేశించారు. పిల్లలు కింద కూర్చోకుండా విధిగా బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. స్క్రాప్ ను తొలగించి పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉన్న వనరులను వృధాగా ఉంచకుండా వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు.

టిపిసిసి,ఓబీసీ డిపార్ట్‌మెంట్ జనగాం జిల్లా అబ్జర్వర్‌గా మేకల బాలు యాదవ్ నియామకం

ఆలేరు ఆర్సీ, ఆగస్టు 13/మీడియా టుడే:



ఓబీసీ వర్గాల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి, పార్టీ కోసం చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులకు, టీపీసీసీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ కన్వీనర్లకి, అలాగే జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు మరియు ఇతర రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మేకల బాలు యాదవ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మేకల బాలు మాట్లాడుతూ "వెనుకబడిన తరగతుల (ఓబీసీ) సంక్షేమం, హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తోందని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని" స్పష్టం చేశారు. అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ ఓబీసీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు తన వంతుగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఓబీసీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ మేకల బాలు యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

బీసీ ఉద్యమ నాయకుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌కు పరామర్శ

కోలుకుని మళ్లీ బీసీ ఉద్యమాన్ని నడిపించాలి: కుల సంఘాల నాయకులు



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆగస్టు 13 మీడియా టుడే న్యూస్

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌ను కుల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పరామర్శించారు.నర్సంపేట పట్టణంలోని శ్రీనివాస్ ముదిరాజ్ స్వగృహానికి గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య భద్రు నాయక్, రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘం రమేష్‌లు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిన బీసీ మహాసభ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో శ్రీనివాస్ ముదిరాజ్ ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ కావడంతో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి ఆరోగ్య యోగక్షేమాలను తెలుసుకుని ధైర్యం చెప్పారు.డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు కుల సంఘాల నాయకులు, బీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం రాజ్యాంగ హక్కులను రక్షించుకుందాం

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు.

చిలుకూరు ఆగస్టు 13 మీడియా టుడే-:

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటి చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 14 వరకు జరుగు పాదయాత్రలు ప్రజా చైతన్య యాత్ర లలో భాగంగా చిలుకూరు మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి ఎస్కె సాహెబ్ అలీ నాయకత్వాన పాత చిలుకూరు సిపిఐ పార్టీ కార్యాలయం నుండి మోటార్ సైకిళ్ళ తో ప్రజా చైతన్య యాత్రను పార్టీజెండా ఊపి ప్రారంభించి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడు తు దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేస్తూ. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ. వ్యవసాయ రంగాన్ని రైతులను హరించి వేసే విదేశీ విధాన స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం తక్షణం రద్దు చేయాలని కార్మిక హక్కులను హరించి వేసే నాలుగు లేబర్ కోడులు రద్దుచేసి . మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో కొనసాగించి 200 రోజులకు పని దినాలు పొడిగించి 700 రూపాయల కూలి పెంచాలని. ఈ పథకానికి బడ్జెట్లో కావాల్సిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు .విద్య . వైద్యం ఉచితంగా అందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలని. ప్రజలు ఎంతో నమ్మకంతో సంక్షేమ పథకాలు తమకు వస్తాయని ఎదురుచూస్తున్నారని .ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయవద్దని లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ ప్రజా చైతన్య యాత్ర చిలుకూరు దూదియా తండా శీతల తండా నారాయణపురం సీతారామపురం సుబ్బోరి గూడెం బేతవోలు గ్రామాలు తిరిగి జెర్రిపోతుల గూడెం గ్రామంలో ముగించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నంద్యాల



రామిరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు వ్యవసాయ కార్యదర్శి సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజు .బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య. పార్టీ శాఖ కార్యదర్శులు చిలువేరు ఆంజనేయులు తాళ్లూరు వెంకటయ్య బెజవాడ వినోద్ కందుకూరి శ్రీను మండల నాయకులు దొడ్డ నాగేశ్వరరావు కస్తూరి సైదులు.తాళ్లూరి రామారావు నేలపట్ల జనార్దన్ కీసర కొండలు కొడారు శీను బాలే బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ విధానం రద్దు చేసి పిఆర్సి అమలు చేయాలి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ..యూఎస్ పి ఎస్ డిమాండ్

మీడియా టుడే ఎర్రుపాలెం:

ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న విద్యారంగం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడం పి ఆర్ఎస్ అమలు చేయడం వంటి తదితర సమస్యలు పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశాబ్దాల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. తొలిదశలో భాగంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేయడం జరిగింది.రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ కి ముఖ్యమంత్రి కి మెమొరడం అందజేయాలని తెలిపారు.అనంతరం యుఎస్ ఎస్పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు అనుమోలు కోటేశ్వరరావు, ముత్తయ్య మాట్లాడుతూ పి ఆర్ సి గడువు ముగిసి మూడు సంవత్సరాలైనా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులు పెన్షనర్ల కోట్లాది రూపాయలు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తరోలు ఇచ్చినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. శాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని పర్యవేక్షకు పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీ మోడల్ గురుకుల ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలని, అనేకమార్లు ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనియెడల



ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు 29వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో యూఎస్పిసి కంచర్ల శ్రీనివాసరావు, నండ్రువెంకటేశ్వరరావు, భూషణ్ రాజ్ ,నీలం సైదారావు,టి వెంకటకృష్ణ, నరాల సాంబశివరెడ్డి, సుధాకర్, ఎన్ జ్యోతి, ధనలక్ష్మి, రత్నకుమారి, నరసింహారావు, ఉపేంద్ర, సతీష్,రవికుమార్, సుబ్బరామరాజు ,బాలకృష్ణ, నిరంజన్, పుల్లారావు, జి శ్రీనివాస్ ,శంకర్ ,రామకృష్ణ, మురళి, రిటైర్డ్ ఉపాధ్యాయులు నీలం అజయ్ కుమార్, బండారుపల్లి రాజారావు, మురళి తదితరులు పాల్గొన్నారు

నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఏటూరునాగారం డివిజన్‌లో అటవీశాఖ అధికారుల బైక్ ర్యాలీ, నిరసనలు



ములుగు జిల్లా ఏటూరునాగారం ఆగష్టు13(మీడియా టుడే)

వేటగాళ్ల కరెంటు ఉచ్చులకు బలైన నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏటూరునాగారం సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్, నార్త్ ఎఫ్ఆర్ఓ అశోక్, తాడ్వాయి ఎఫ్ఆర్ఓ రమేష్‌లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ముందుగా ఎఫ్‌డీఓ రమేష్ అమరుడికి నివాళులు అర్పించారు. అనంతరం వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి ఏటూరునాగారం డివిజన్‌లో పరిధిలోని అటవీశాఖ అధికారులు అటవీశాఖ కార్యాలయం నుంచి కూరగాయాల మార్కెట్ వరకు బైక్ ర్యాలీ, నిరసనలు చేపట్టారు. అనంతరం బస్టాండ్ వద్ద ఎఫ్ఆర్ఓలు మాట్లాడుతూ బూర్గంపాడు మండలం నకిరిపేట సమీపంలో అడవిలో జంతువుల కోసం వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చు తగిలి చెరువు సింగారం వెస్ట్ బీట్ నవీన్ చనిపోయారు. ఈ మరణానికి కారణమైన వేటగాళ్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం చేసుకొని జీవించాల్సిన కుటుంబం, భార్య, పిల్లలు ఆగమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని ప్రజలు, యువకులు, వేటగాళ్లు మీ అవసరాల కోసం మా ప్రాణాలతో ఆటలు ఆడుకోవద్దని వేడుకున్నారు. అడవులను కాపాడే మాకు వన్యప్రాణుల పేరుతో కరెంటు ఉచ్చులు పెట్టి మా ఉసురుపోసుకోవద్దని విన్నవించారు. చేతులెత్తి వేడుకుంటున్నాము..అడవుల్లో ఉచ్చులు పెట్టొద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఏటూరునాగారం, వెంకటాపురం డివిజన్ జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్, మంగపేట ఇన్‌చార్జ్ లాయక్ హుస్సేన్, జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, శేషు, ఏటూరునాగారం దక్షిణం, ఏటూరునాగారం ఉత్తరం, తాడ్వాయి, మంగపేట, వెంకటాపురం(కె), వాజేడు. దూలపురం రేంజ్‌లకు చెందిన డిప్యూటీఎఫ్ఆర్ఓలు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

అనాసాగరంమాజీ సర్పంచ్ మురు కొండకిషన్ రావుమామ జోగుపర్తి వీరభద్రయ్య దశదిన కార్యక్రమం

పాల్గొన్నతెలుగుదేశంపార్టీ జిల్లా నాయకుడుకొండబాలకరుణాకర్

నేలకొండపల్లి ఆగస్టు 13 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లిమండల పరిధిలోనిఅనాసాగరం గ్రామంలో గురువారం.అనా సాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్.తెలుగుదేశం పార్టీ నాయకుడు.మురకొండ కిషన్ రావు.మామ పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ జోగుపర్తి వీరభద్రయ్య. దశదినకార్యక్రమంజరిగినది. ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు.పాలేరు నియోజకవర్గ పార్టీ మాజీ ఇంచార్జ్ కొండ బాల కరుణాకర్ పాల్గొని వీరభద్రయ్య. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. నాగార్జున శ్రీనివాస్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ ,గడిపూడివెం కటేశ్వరరావు. అరెకట్లకొండలరావు. నేలకొండపల్లి ఉప సర్పంచ్ మద్దినేని



మహేష్ , నేలకొండపల్లి మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సూరపనేని రామక్రిష్ణ , గోగినేని సీతారాంబాబు.పావులూరి వెంకటేశ్వర్లు. చవళం ప్రవీణ్ , కర్ణాటి అశ్వనీకుమార్ , రాయలకోటేశ్వరరావు , కామినేని శ్రీనివాసరావు,నూక హనుమంతరావు.నల్లమోతు సత్యనారాయణ. నామాఉపేందర్. వసమాసతీష్ ,మల్లెంపాటి లహరిన్ ,మీరా సాహెబ్ , అనాసాగరం గ్రామశాఖ అధ్యక్షుడు మురుకొండ అచ్చయ్య ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ



ఇబ్రహీంపట్నం, ఆగస్టు13(మీడియా టుడే):
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కప్పపహాడ్ మాజీ ఎంపీటీసీ జంగయ్య అన్నారు. గురువారం కప్పపహాడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇబ్రహీంపట్నం కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కత్తుల ఆనంద్‌కుమార్‌తో కలిసి స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాలను దేవాలయంతో సమానంగా భావించి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో సర్పంచ్ గీత, ఉప సర్పంచ్ రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మంజుల,మాజీ సర్పంచ్ సామల హంసమ్మ, మాజీ ఉపసర్పంచ్ మున్నీరు, మాజీ కో ఆప్షన్ సభ్యులు సతీష్ గౌడ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆలేరులో 24 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం



ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాటమయ్య నగర్‌లో బుధవారం సాయంత్రం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించి ఓ వ్యక్తి నుంచి 24 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక ఆధ్వర్యంలో ఎస్సై నిరోషా, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుళ్లు గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, నాగేంద్రబాబు, మహేష్ తదితర సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 24 గ్రాముల డ్రై గంజాయి పట్టుబడింది.దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

ప్రధాని మోడీ పిలుపు మేరకు పాములపర్తిలో తిరంగా యాత్ర

-బిజెపి నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ



మర్కుక్,ఆగస్టు13 మీడియా టూ డే
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు పాములపర్తి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల బిజెపి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్,సిద్దిపేట జిల్లా విహెచ్ పి అధ్యక్షులు పాములపర్తి ప్రభాకర్ రెడ్డి,మాట్లాడుతూ జాతీయ జెండా పట్ల గౌరవం,దేశభక్తి భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ యాత్రను నిర్వహించామన్నారు.త్రివర్ణ పతాకం భారతదేశ ఐక్యత,స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి,దేశ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ తాడం గణేష్,కొత్వాల్ రాజు,స్వామి గౌడ్,మేకచేవుల బాలకిషన్,శ్రీగిరిపల్లి ప్రవీణ్,లేంకల సురేష్,ఉప్పరి స్వామి,బోయిని స్వామి,ఉప్పరి నరేష్,బొమ్మ స్వామి,హరికృష్ణ,చిగురుపల్లి నితిన్,అనిల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కాంగ్రెస్ ఆఫీసులో ఘనంగా జరిగిన16 వ విడత ప్రజావాణి కార్యక్రమం



మీడియా టుడే ఖమ్మం ఆర్సి
ఖమ్మం : గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, సంజీవరెడ్డి భవనము లో 16 వ విడత ప్రజావాణి కార్యక్రమం నందు ప్రజలసమస్యలకు సత్వర పరిష్కారం కొరకు జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆదేశానుసారం నిర్వహించడం జరిగినది. ప్రజావాణి కార్యక్రమంలో పాలేరు డివిజన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు నిర్వహించినారు.యీ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహ రావు, మంకెన శ్రీనివాస్ రావు, కళ్లెం వెంకట రెడ్డి, గొల్లపూడి వీరన్న, బానోతు వినోద, డి సి సి దామ స్వరూప, ముక్రం భాయ్, కొట్టె రాజశేఖర్, కొప్పుల వెంకటరత్నం, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, పంది రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందితుల అరెస్ట్

గూగుల్, టెలిగ్రామ్ ద్వారా మీసేవ, మనీ ట్రాన్స్‌ఫర్ కేంద్రాల వివరాల సేకరణ



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్:
మీడియా టుడే , ఆగస్టు 13
పోలీసుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతరు జిల్లా నిందితులు బాధితుల నుండి సుమారు 15 లక్షల వరకు మోసాలు నిందుతులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలల్లో 28 కి పైగా కేసులునిందుతుల నుంచి మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, రూ.18 వేల నగదు స్వాధీనం.మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ఈసందర్భంగా డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ....నల్గొండ జిల్లా మోతే మండలానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లోని అల్మాస్‌గూడలో నివాసం ఉంటున్న కిలుకాని సాయిచంద్ (30) సూర్యాపేటకు చెందిన వ్యక్తిగా, ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లో నివాసం ఉంటున్న కట్కూరి శరత్ కుమార్ (31) అనే వ్యక్తులు మీసేవ కేంద్రాలు, మనీ ట్రాన్సాక్షన్ సెంటర్లకు సంబంధించిన ఫోన్ నంబర్లను గూగుల్, టెలిగ్రామ్ ద్వారా సేకరిస్తు అమాయక బాధితులకు ఫోన్ చేసి, తాము ఏ ఏస్ ఐ శ్రీనివాస్ రెడ్డి అనే పోలీస్ అధికారిగా పరిచయం చేసుకుని, పోలీస్ అధికారులకు అత్యవసరంగా హాస్పిటల్ ఖర్చుల కోసం డబ్బులు అవసరమయ్యాయని, వెంటనే ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించాలని నమ్మించే వారని,నిందితులు తమ నేరానికి అనుగుణంగా ముందుగానే ఒక పెట్రోల్ బంక్ సిబ్బందిని సంప్రదించి, తమ వాహనం లేదా బోర్ బండి రిపేర్‌కు వచ్చిందని, మా సార్ డబ్బులు వారి ఫోన్ నంబర్‌కు పంపిస్తారని చెప్పి వారి నంబర్‌ను తీసుకుని,ఆ తర్వాత ఆ నంబర్‌ను మీసేవ నిర్వాహకులకు ఇచ్చి, బాధితుల నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు బదిలీ చేయించేవారని, డబ్బులు బదిలీ అయిన అనంతరం నిందితులు పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి నగదును తీసుకునేవారని తెలిపారు. ఇందులో భాగంగా నిందితులు సాయిచంద్, శరత్ కుమార్‌లు చందుర్తి మండలానికి చెందిన చిలుక పెంటయ్యకు ఫోన్ చేసి, తాము చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి ఏ ఏస్ ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతున్నామని పరిచయం చేసుకున్నారు. తన బాబు ప్రాణం బాగోలేక హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేర్పించామని, అత్యవసరంగా రూ.70,000 అవసరముందని, డబ్బులు పంపిస్తే హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఇస్తానని పెంటయ్యను నమ్మించారు.నిందితులు చెప్పిన మాటలను నిజమని నమ్మిన పెంటయ్య డబ్బులు పంపేందుకు సిద్ధం కాగా, నిందితులు హైదరాబాద్‌కు చెందిన ఒక పెట్రోల్ బంక్ ఫోన్ నంబర్‌ను అతనికి ఇచ్చారు. ఆ నంబర్‌కు రూ.70,000 ఆన్‌లైన్‌లో పంపించాడు. డబ్బులు పంపిన అనంతరం నిందితులు తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన పెంటయ్య చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చందుర్తి సీఐ రవీందర్, ఎస్ఐ రమేష్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలను ఉపయోగించి నిందితుల అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, నిందితుల నుంచి నేరం ద్వారా సమకూరిన సొమ్ములో భాగంగా రూ.18,000 నగదు, నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు. చాకచక్యంగా వ్యవహరించి నిందుతులను అరెస్ట్ చేసిన సి.ఐ రవీందర్, ఎస్.ఐ రమేష్, ఆర్.ఎస్.ఐ జునైద్, సిబ్బంది అనిల్, గంగ రెడ్డిని డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

ఆశా కార్యకర్తలపై డాక్టర్ వేధింపులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

డాక్టర్ ప్రవీణ్ కుమార్‌పై 31 మంది ఆశా కార్యకర్తల ఫిర్యాదు

20 ఏళ్లుగా సేవలందిస్తున్న ఆశాలకు వేధింపులు న్యాయం చేయాలని విజ్ఞప్తి



ఆలేరు ఆర్సీ,ఆగస్టు 13/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రవీణ్ కుమార్ తమను వ్యక్తిగతంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ 31 మంది ఆశా కార్యకర్తలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి ఫిర్యాదు చేశారు. గత 20 సంవత్సరాలుగా గుండాల పీహెచ్‌సీ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆశా కార్యకర్తలుగా విధులు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గత ఎనిమిది నెలలుగా డిప్యూటేషన్‌పై వచ్చిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ తమతో నిర్వహించే సమావేశాల్లో వ్యక్తిగతంగా విమర్శిస్తూ, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ యూనిఫాం, దుస్తులు, వ్యక్తిగత విషయాలపై కూడా ఇతరుల సమక్షంలో విమర్శలు చేస్తూ అవమానకరంగా మాట్లాడుతున్నారని తెలిపారు. ఆఫ్టర్ ఆల్ మీరు ఆశాలు అంటూ తమను చులకనగా మాట్లాడటం ద్వారా తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి, తమకు న్యాయం చేయడంతో పాటు, విధులను ప్రశాంతంగా నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కూడా తమ వినతిపత్రాన్ని అందజేసి, సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.:యూఎస్పీసి

నడిగూడెం, ఆగస్టు 13(మీడియా టుడే)-:
దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది.రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా మండల గిర్దవర్ నడిగూడెం గారి ద్వారా ముఖ్యమంత్రి గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం యుఎస్పీసీ నాయకులు మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే అమలు పరచాలని పెండింగ్లో ఉన్న ఆరు డి ఏ ల ను వెంటనే మంజూరు చేయాలని,ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు మంజూరయ్యే వరకు ప్రతినెల 2000 కోట్ల రూపాయలు కేటాయించాలని
కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని,హెల్త్ కార్డులు సక్రమంగా అమలు పరచాలని అశాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని, పర్యవేక్షకు పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీ, మోడల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని29 డిమాండ్లతో కూడిన మెమొరాండమును మండల గిర్దావర్ కొండపల్లి గోపాలకృష్ణ గారికి ఇవ్వడం జరిగింది.



ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఫ్ మండల ప్రధాన కార్యదర్శి కామల్ల గోపయ్య టి పి టి ఎఫ్ మండల బాధ్యులు ఎండి మౌలానా, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు కత్తి వెంకటేశ్వర్లు, మండల టి జి యు ఎస్అధ్యక్షులు బి. సైదులు, టీఎన్జీవో మండల అధ్యక్షులు చిలకల ఉపేందర్ సీనియర్ నాయకులు గోపతి ఉపేందర్రావు, పట్ల శ్రీధర్ తోడేటి బాబు ఏపూరి పర్వతాలు బిల్డే వెంకటేశ్వర్లు రాయపూడి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడుతాం తాసిల్దార్ సైదులు



మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 13):
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ స్థలాలు గ్రామాల్లోని ప్రభుత్వ భూములు అన్ని అక్రాంతం కాకుండా సాధ్యమైనంతవరకు కాపాడతామని తహసిల్దార్ సైదులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. 294 సర్వేనెంబర్ లో కొన్ని సమస్యలు ఉన్నందున, ఆ భూములకు రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్ట్రార్కు లేఖ రాసినట్లు తెలిపారు.

స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13):
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు.గురువారం ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తో కలిసి మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. వేడుకల్లో సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు.

దయాకర్ రెడ్డిని కలిసిన దేవయ్య చారి


పెన్షన్ల మంజూరుకు విజ్ఞప్తి



మీడియా టుడే ఖమ్మం ఆర్సి
ఖమ్మం : గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ని 28వ వార్డు కాంగ్రెస్ నాయకుడు అక్కినేపల్లి దేవయ్య చారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల దేవయ్య చారి సీపీఐకి రాజీనామా చేసి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా దేవయ్య చారి మాట్లాడుతూ 28వ వార్డులోని ఒంటరి మహిళలు, వితంతు మహిళలు, వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని తుంబూరి దయాకర్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు. వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని దయాకర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు దేవయ్య చారి తెలిపారు.

భారత దేశ నమూనాలో క్రిష్ణవేణి విద్యార్థులు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు13:రామన్నపేట,ప్రతినిధి



ఈ నెల 15 న జరుగబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు గురువారం వినూత్నంగా తమ పాఠశాల ప్రాంగణంలో భారత దేశ నమూనాను ప్రదర్శించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులచే వినూత్నంగా నిర్వహించిన భారత దేశ నమూనా ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. వినూత్నంగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె.మణి అభినందించారు.

జోగుపర్తివీరభద్రయ్యచిత్రపటానికిపూలమాలవేసిఘ నినివాళులర్పించినమాజీఎమ్మెల్యేవెంకట వీరయ్య

నేలకొండపల్లి ఆగస్టు 13 మీడియా టుడే ప్రతినిధులు



నేలకొండపల్లిమండల పరిధిలోనిఅనాసాగరం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీసీనియర్.ఎ నాయకుడుజోగుపర్తి వీరభద్రయ్య.దశదిన కర్మకు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యుడు సంద్ర వెంకట వీరయ్యహాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.?అనంతరం వీరభద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికితమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలోఖమ్మంజిల్లాపశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు నేలకొండపల్లి మండల బి.ఆర్. ఎస్.పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య. పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను.మండల నాయకుడు హుస్సేన్.నాచే పల్లి సొసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ.అనాసాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మురకొండ కిషన్ రావు. తిరుమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మదనపు ప్రవీణ్. నెల్లూరి భద్రయ్య. మురకొండ అచ్చే శ్వరరావు. రుద్రారపు ఆంజనేయులు. షేక్ మీరా సాబ్. బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకుడు పాపినేని వెంకటనారాయణ.నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ నున్నా అనిల్. ఊటుకూరి ప్రసాద్. అనాసాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పాపినేని కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌పల్లి వద్ద లారీ ఢీ - ద్విచక్ర వాహనదారుడు మృతి

భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో ఘోర ప్రమాదం

మర్కుక్ ఆగస్టు13 మీడియా టూ డే




సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని గణేష్‌పల్లి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన విషాదం నింపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిగుల్ గ్రామనికి చెందిన మార్కుంటి రాంరెడ్డి(45)వృత్తిరీత్యా రైతు.బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం పై తన వ్యవసాయ భూమికి వెళ్తున్నారు.ఈ క్రమంలో గణేష్‌పల్లి శివారులోని భారత్ పెట్రోలియం బంక్ సమీపానికి చేరుకోగానే,జగదేవ్‌పూర్ వైపు నుండి గణేష్‌పల్లి వైపు వస్తున్న లారీ నం.కే ఏ 32ూూ2974 డ్రైవర్ అజాగ్రత్తగా,నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడంతో రాంరెడ్డి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాంరెడ్డికి తల,చేతులు,కాళ్లకు తీవ్ర గాయాలై రక్తస్రావమైంది.కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకునేలోపే ఆయన మృతి చెందారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రైవేట్ వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై మృతుని భార్య మార్కుంటి సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మర్కుక్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.98/2026, బిఎన్ఎస్ సెక్షన్ 106(1) కింద మర్కుక్ ఎస్సై యునస్ అహ్మద్ అలీ కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టి,ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అవసరమైన ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

ఉప్పల్‌లో రేణుక ఎల్లమ్మ బోనాల జాతరకు సర్వం సిద్ధం

ఈ నెల 16న వైభవంగా వేడుకలు

భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి: శ్రీధర్ గుప్తా



ఉప్పల్, ఆగస్టు 13 (మీడియా టుడే ప్రతినిధి): ఉప్పల్‌లోని శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఈ నెల 16న బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.

అమ్మవారి సేవలో భక్తులు

బోనాల పండుగను పురస్కరించుకుని మహిళలు, భక్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పరిసర కాలనీల ప్రజలు, భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని శ్రీధర్ గుప్తా కోరారు.


భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కొత్త పింఛన్లకు అర్హులు దరఖాస్తు చేసుకోండి

అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి

వికారాబాద్ మీడియా టుడే ఆగస్టు 13:-



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వికారాబాద్ 16వ వార్డు గంగారం కౌన్సిలర్ మున్నూరు పుష్పలత శ్రీకాంత్ తెలిపారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు ప్రభుత్వ పథకాల ద్వారా అండగా నిలిచేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కొత్త పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. అందిన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.16వ వార్డు గంగారం పరిధిలో ఇప్పటివరకు కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోని అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే ఆలస్యం చేయకుండా దరఖాస్తు చేసుకోవాలని కౌన్సిలర్ మున్నూరు పుష్పలత శ్రీకాంత్ కోరారు. అర్హులైన వారు అవసరమైన పత్రాలతో తనను సంప్రదించడంతో పాటు వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కూడా దరఖాస్తు వివరాలను సమర్పించవచ్చని సూచించారు.పింఛన్‌కు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, దరఖాస్తు ప్రక్రియలో పూర్తి సహకారం అందిస్తామని మున్నూరు పుష్పలత శ్రీకాంత్ తెలిపారు.

అమ్మ పేరుతో సేవ చేయడం అభినందనీయం

మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ -మటూరులో ఘనంగా సుదగాని పద్మ 20వ వర్ధంతి

ఉచిత వైద్య శిబిరం, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూర్ గ్రామం కీర్తిశేషులు సుదగాని పద్మ 20వ వర్ధంతిని పురస్కరించుకుని తమ కుమారుడు సుదగాని ఉదయ్ కిరణ్ చేపట్టిన సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కొనియాడారు. గురువారం మటూరు గ్రామంలో సుదగాని పద్మ కుటుంబ సభ్యులు, టీఎక్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష పడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూర నర్సయ్య గౌడ్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులు చదువుకునే వయసులో లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగితే విజయాలు వాటంతట అవే వస్తాయనీ, దాతలు అందించే ఇలాంటి ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి అని ఆయన దిశానిర్దేశం చేశారు. పేదలకు ఉచిత వైద్య పరీక్షలు అందించడం, విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేయడం సమాజానికి ఆదర్శనీయమని ప్రశంసించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, గ్రామస్తులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ శిబిరంలో ముఖ్యమైన ఆరోగ్య సూచికలైన రక్తపోటు (బీపీ), రాండమ్ బ్లడ్ షుగర్, ఈసీజీ, ఎత్తు, బరువు, బాడీ మాస్ ఇండెక్స్ తో పాటు కంటి పరీక్షలను నిపుణులైన వైద్యులతో ఉచితంగా నిర్వహించారు. సుమారు 250 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, ప్రముఖ కవి, రచయిత, కోదారి శ్రీను, ఎవరెస్ట్ శిఖర అధిరోహిని అన్విత, సింగర్ యాట సంధ్య, టీఎక్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శోభన్, సర్పంచ్ జన్నే సిద్ధులు, పద్మ కుటుంబ సభ్యులు సుదగాని రాజయ్య, ఉదయ్ కిరణ్, శ్రీరామ్, గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన విస్తృతంగా కల్పించాలి

రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలి - రోగులకు కౌన్సెలింగ్, మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 13

: ఎయిడ్స్ నియంత్రణపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎయిడ్స్ నియంత్రణపై వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, విద్య, యువజన శాఖ, జడ్పీ సీఈవో తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎయిడ్స్ పాజిటివ్ కేసులు ఎన్ని ఉన్నాయి? వారు ఎక్కడ వైద్య సేవలు పొందుతున్నారు? మందులు, కౌన్సెలింగ్ తదితర సేవలు ఎక్కడ పొందుతున్నారని అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో మొత్తం 1283 పాజిటివ్ కేసులు ఉన్నాయని, వారికి నెలనెలా మందులు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ దవాఖానల్లో ఎయిడ్స్ రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, రోగులకు నిరంతరం వైద్యం, మందులు, కౌన్సెలింగ్ చేయాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో



విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పాజిటివ్ కేసులు వచ్చిన చోట పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఒక షెడ్యూల్ సిద్ధం చేయాలని, దాని ప్రకారం పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. యువత, విద్యార్థులకు అవగాహన సమావేశాలు, పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి,విక్రయదారులు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటూనే, వినియోగదారులకు సరఫరా మార్గాలను అడ్డుకోవడం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.నేర సమీక్షాసమావేశం గురువారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు.సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....సమాజంలో డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టి బాధితులను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయడం చాలా ముఖ్యమని అన్నారు. పాఠశాలలు,కాలేజీలలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. సమాజిక మాధ్యమాల అతిగా వాడకం వల్ల పిల్లలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని,ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్, ఫేస్‌బుక్, గేమింగ్ యాప్‌ల ద్వారా నేరగాళ్లు మైనర్ పిల్లలతో స్నేహం చేస్తున్నారని, పిల్లలను ప్రేమ పేరుతో నమ్మించి,లోబరుచుకుని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వ్యక్తిగత ఫోటోలు సేకరించి వాటిని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని

తెలిపారు. దీనివల్ల పోక్సో కేసు ఫిర్యాదులు సైతం పెరుగుతున్నాయని అన్నారు.పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని, వాహనదారులు వేగ పరిమితులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరిని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం,అతివేగం,డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.చోరీ సొత్తు రికవరీ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయడానికి సాంకేతికతను, ప్రత్యేక బృందాలను ఉపయోగించాలని,అదేవిదంగా రాత్రి గస్తీని పెంచడం, సీసీ కెమెరాల నిఘా, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా దొంగతనాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏసీపీలు వసుందర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, సారంగపాణి,నరసింహారావు, మహేష్, సాంబరాజు, సత్యనారాయణ, సర్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తదుపరి దశల్లోనూ అప్రమత్తంగా ఉండాలి

బీఎల్ఏలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచన



నారాయణఖేడ్: ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) రాబోయే దశల్లోనూ మరింత అప్రమత్తంగా పనిచేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి ఫయీం సూచించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని బీఎల్ఏలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో మొదటి దశలో ఉమ్మడి మెదక్ జిల్లాలోనే నారాయణఖేడ్ నియోజకవర్గం ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ తదుపరి దశల్లోనూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు.

విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

అనంతరం నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఉచిత లాంగ్ నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం నాణ్యమైన 12 నోట్‌బుక్స్‌ను అందిస్తోందని తెలిపారు. కళాశాలలో సుమారు 900 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడం అభినందనీయమన్నారు. ఈ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించడం నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు.ఽ ార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, ఉపప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో మార్మోగిన భైంసా

- జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్
- ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపు
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసిన ఎమ్మెల్యే





భైంసా, ఆగస్టు 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి : దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ భైంసా పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని జాతీయ జెండాను చేతబట్టి ముందుకు సాగారు. జాతీయ జెండాలతో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత, విద్యార్థులు ర్యాలీలో పాల్గొనడంతో పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం జెండాను ఎగురవేయడం మాత్రమే కాకుండా దేశం పట్ల ప్రతి ఒక్కరికీ ఉన్న బాధ్యతను గుర్తు చేసే కార్యక్రమమని ఎమ్మెల్యే అన్నారు. దేశ సమైక్యత, సార్వభౌమత్వం, జాతీయ భావాలను బలోపేతం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయని పేర్కొన్నారు. నంతరం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ నిర్మాణంలో మహనీయులు చేసిన సేవలను స్మరించుకోవాలని అన్నారు. ప్రత్యేకంగా యువత పెద్ద సంఖ్యలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలుసుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో యువత తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి నిర్వహించిన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ఉత్సాహంగా సాగింది. దేశభక్తి నినాదాలతో ర్యాలీ మార్మోగింది. విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యతను చాటారు. పలుచోట్ల ప్రజలు ర్యాలీకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలతో పట్టణ వీధుల్లో కనిపించిన ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటా దేశభక్తి భావన మరింత బలపడాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి





వికారాబాద్ మీడియా టుడే ఆగస్టు 13:- వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి శాంతి భద్రతలు, నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్పీ, కేసుల దర్యాప్తు తీరును, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నూతనంగా నిర్మాణం జరుగుతున్న బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతితో పాటు పోలీస్ సిబ్బంది, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఫిర్యాదులపై సత్వర స్పందన అందించాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని తెలిపారు. నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి అసాంఘిక కార్యకలాపాలపై నిరం తరం నిఘా ఉంచాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాలు, ఎన్‌డీపీఎస్ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ప్రజల భద్రత, ల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, విధి నిర్వహణలో అప్రమత్తత, క్రమశిక్షణ, నిబ ద్ధతను ఎల్లప్పుడూ పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సీఐ కొండల్ రెడ్డి, బొంరాస్‌పేట్ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలసదనంలోని చిన్నారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి

సమస్యలను తెలుసుకున్న జిల్లా రెవెన్యూ అధికారి, డీడబ్ల్యూఓ పాండు



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 13): పిల్లల సంక్షేమం, రక్షణ, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి, ఇంచార్జీ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ డీడబ్ల్యూఓ పాండు అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలోని బాలసదనాన్ని సందర్శించిన ఆయన అక్కడి చిన్నారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాబాల సదనంలోని ప్రతి చిన్నారితో నేరుగా మాట్లాడి వారి వ్యక్తిగత అంశాలు, విద్య, ఆరోగ్యం, భద్రత, వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలు తదితర విషయాలను సావధానంగా ఆలకించారు. చిన్నారులు స్వేచ్ఛగా తమ సమస్యలను,అభిప్రాయాలను వెల్లడించేలా వారితో మాట్లాడారు. పిల్లలు తెలిపిన అంశాలను పరిశీలించి, వారి అవసరాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు .బాలసదనంలో చిన్నారులకు అందుతున్న భోజనం, విద్య, వైద్యం, వసతులు, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలపై కూడా ఆయన వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను నిరంతరం అందుబాటులో ఉంచాలని, వారి పట్ల సిబ్బంది ప్రేమాభిమానాలతో వ్యవహరించాలని సూచించారు. బాలల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి విద్యాభ్యాసం, మానసిక వికాసం, వ్యక్తిత్వ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలసదనంలోని చిన్నారులకు ఒక దాత అందజేసిన నూతన వస్త్రాలను జిల్లా రెవెన్యూ అధికారి, డీడబ్ల్యూఓ పాండు చేతుల మీదుగా పంపిణీ చేశారు. నూతన వస్త్రాలు అందుకోవడంతో చిన్నారులు సంతోషం వ్యక్తం చేశారు.బాలసదనంలోని చిన్నారులకు అవసరమైన వస్తువులను దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అందించడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. బాలల సంక్షేమం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలన బాలల పరిరక్షణ విభాగానికి చెందిన టి. శ్రీశైలం గౌడ్, సుదర్శన్, మలేష్ యాదవ్, వేణుగోపాల్, సీడీపీవో శ్రీమతి లక్ష్మి, చిల్డ్రన్ సూపరింటెండెంట్ భాగ్యమ్మతో పాటు బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.

మర్కుక్ రైతు వేదికలో

సబ్సిడీ కంది విత్తనాల పంపిణీ

మర్కుక్ ఆగస్టు 13 మీడియా టూ డే సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల రైతు వేదికలో రైతులకు సబ్సిడీపై పిఆర్ జి 176 రకం కంది విత్తనాలు పంపిణీ చేస్తున్నారు.మండల వ్యవసాయ అధికారి రాము తెలిపిన వివరాల ప్రకారం 4 కిలోల విత్తనాల ప్యాకెట్ ధర రూ.400 గా నిర్ణయించారు. కంది సాగు చేయదలచిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతు వేదిక నుంచి విత్తనాలు తీసుకెళ్లాలని సూచించారు.



ఉద్యోగ విరమణ పొందుతున్న హోం గార్డ్ బాలరాజు కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 13 జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న బాలరాజును గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన మీ సేవలు మరువమని, పదవి విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని జిల్లా ఎస్పీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రమేష్ పాల్గొన్నారు..

3 రకాల పప్పు ధాన్యాలతో మువ్వన్నెల జెండా

చిత్రించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

గజ్వేల్ ఆగష్టు 13మీడియా టూ డే



స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పప్పు ధాన్యాలతో మువ్వన్నెల జెండాను అద్భుతంగా రూపొందించి దేశభక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినూతన ఆలోచనతో 3రకాల పప్పు ధాన్యాలను ఉపయోగించి రెపరెపలాడే మూడు రంగుల భారీ జెండాను చిత్రించానన్నారు. దైవభక్తి ముఖ్యమే అంతకన్నా ముందు దేశభక్తి కూడా ప్రతి వ్యక్తిలో కలిగినప్పుడే మన దేశం యొక్క గొప్పతనం తెలుస్తుందన్నారు. కాషాయంకు ఎర్రపప్పు, తెలుపుకు బియ్యం, ముదురు ఆకుపచ్చకు పెసర్లు ఉపయోగించానన్నారు.

మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 14 : ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని సరిహద్దు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న మొరిగినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఇస్నాపూర్ మున్సిపల్, ముత్తంగి డివిజన్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల నుండి వచ్చే మురుగు నీటిని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని యుజిడిల ద్వారా తరలించాల్సి వస్తోందని తెలిపారు. యుజిడిల పైపు సామర్థ్యం తక్కువ ఉండడం మూలంగా నిరంతరం సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో జనాభాకు అనుగుణంగా నూతన అంతర్గత మురుగు నీటి కాలువల పైపులైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అతి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు, డిఈలు కృష్ణవేణి, నరసింహ రావు, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, కౌన్సిలర్లు అంజనేయులు, వెంకటేష్, మేరాజ్ ఖాన్, నిజాముద్దీన్ బాబా, అబిద్, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.



స్టూడెంట్స్ లో లీడర్షిప్ క్వాలిటీస్ పెంచాలి

హెడ్ బాయ్,హెడ్ గర్ల్స్ ఎన్నికలు పూర్తి



స్టూడెంట్స్ లో లీడర్షిప్ క్వాలిటీస్ పెంచాలని శ్రీ సాయి చైతన్య హై స్కూల్ యాజమాన్యం గంగాధర్ గౌడ్ అన్నారు. గురువారం శంకరంపేట లోని శ్రీ సాయి చైతన్య హైస్కూల్లో హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు,బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే ఈ ఎన్నికల ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానాన్ని అందించడం మాత్రమే కాదని నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, మానవీయ విలువలు మరియు మంచి పౌరులుగా ఎదగడానికి అవసరమైన జీవన విలువలను అందించడం మా లక్ష్యం అన్నారు.ఈ ఎన్నికల ద్వారా విద్యార్థులు తమ నాయకులను తామే ఎన్నుకోవడం, తమ ఓటు విలువను తెలుసుకోవడం, నాయకత్వ బాధ్యతను అర్థం చేసుకోవడం వంటి ప్రజాస్వామ్య పాఠాలను ఆచరణలో నేర్చుకున్నారు. హెడ్ బాయ్ హెడ్గార్లుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేసి స్టూడెంట్స్ లో మంచి క్వాలిటీస్ పెంచేందుకు అందరని ఎంకరేజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంగాధర్ గౌడ్ భూమేశ్వర్ గౌడ్, కరస్పాండ్ శ్రీకర్ గౌడ్,అనిరుధ్ గౌడ్, అడ్మినిస్ట్రేషన్ రసజ్ఞ, టీచర్స్,స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో కూలీ ఆత్మహత్య

మల్లాపూర్‌లో విషాద ఘటన -భర్త మృతిపై అనుమానం లేదన్న భార్య



మల్లాపూర్, ఆగస్టు 13(మీడియా టుడే ప్రతినిధి):

ఆర్థిక ఇబ్బందులతో మానసిక ఒత్తిడికి గురైన ఓ కూలీ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మల్లాపూర్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బిలోలి తాలూకా కుందల్వాడికి చెందిన గుడుమలార్ మోహన్ (35) కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య అనితతో కలిసి పని కోసం ఈ నెల 7న హైదరాబాద్‌కు వచ్చాడు.

పని కోసం హైదరాబాద్‌కు వచ్చి..

మొదట మియాపూర్‌కు వెళ్లిన దంపతులకు అక్కడ పని లభించకపోవడంతో 9వ తేదీన రాత్రి మల్లాపూర్‌లోని సూర్యానగర్‌లో నివసిస్తున్న బంధువు జంపాల పృథ్వి ఇంటికి వెళ్లి అక్కడే ఉంటున్నారు. మోహన్ కూలీ పని కోసం మల్లాపూర్ లేబర్ అడ్డాకు వెళ్లగా.. అతని భార్య అనిత 12న ఓ పాఠశాలలో ఆయాగా ఉద్యోగంలో చేరింది.

భార్యను బయటకు పంపి..

గురువారం ఉదయం భార్యాభర్తలు పాఠశాలకు వెళ్లారు. అనంతరం మోహన్ కూలీ పని కోసం బయటకు వెళ్లి సుమారు 11 గంటలకు తిరిగి వచ్చి భార్యను రూ.1,000 అడిగాడు. తన అన్నయ్య, వదిన ప్రమాదానికి గురయ్యారని.. అత్యవసరంగా వెళ్లాల్సి ఉందని చెప్పినట్లు భార్య పోలీసులకు తెలిపింది.

అనంతరం మోహన్ భార్యను గదికి తీసుకెళ్లి, ఆమెను బయటకు పంపి తలుపును లోపల నుంచి మూసుకున్నాడు. ఎంతసేపటికీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన భార్య కిటికీలోంచి చూడగా.. మోహన్ చున్నీతో పైకప్పు రాడ్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు.

ఆర్థిక సమస్యలే కారణమా?

భార్య కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకుని పోలీసులకు, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. పోలీసులు స్థానికుల సహాయంతో తలుపు తెరిచి మోహన్‌ను కిందకు దించారు. 108 సిబ్బంది పరీక్షించి మధ్యాహ్నం 12.52 గంటలకు మృతి చెందినట్లు నిర్ధారించారు.మోహన్ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడని, తన భర్త మృతిపై ఎలాంటి అనుమానం లేదని భార్య అనిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మానసిక ఒత్తిడికి గురై మోహన్ ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండవచ్చని ఆమె తెలిపింది.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసు దర్యాప్తును హెడ్ కానిస్టేబుల్ మట్టయ్య చేపట్టారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 13:

రాయికల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ నాగార్జునకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, అన్ని రకాల పెండింగ్ బకాయిలను ఏక మొత్తంలో విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలనే తదితర డిమాండ్లతో కూడిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి మెమోరండం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఏఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్, డిటీఎఫ్ బాధ్యులు రాజశేఖర్, పద్మ, టీపీటీఏఫ్ బాధ్యులు శ్రీధర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 13:

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి జాతీయతను చాటుకోవాలని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్న ధర్మపురి అన్నారు. రాయికల్ పట్టణంలోని అంగడిబజార్ లో గురువారం చిన్న ధర్మపురి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించి తదనంతరము పట్టణ ప్రజలకు జాతీయ జెండాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలతో నిర్మితమైన భారతావని...అభివృద్ధిలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేలా దేశ ప్రజలందరూ పాటుపడాలని, నేడు విదేశాలలో భారతీయ యువకులకు గౌరవం దక్కుతుందంటే అది మోడీ చేసిన ఘనతే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్, వేముల మౌనిక రాము, తోపారపు ప్రశాంతి సురేష్, కునారపు మానస, పట్టణ ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్, ఉపాధ్యక్షులు అల్లే నర్సయ్య, కడార్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సురతాని భాగ్యలక్ష్మి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వాసం రమ, నాయకులు బోడుగం శ్రీకాంత్ రెడ్డి, సామల్ల సతీష్, సింగని సతీష్, చందా రమేష్, రాజీవ్ నేత, కైరం సుదర్శన్, షెట్కర్ విటల్, అందే శంకర్, సుమన్, పల్లికొండ నరేష్, శేఖర్, గోపి, రాము తదితరులు పాల్గొన్నారుష


బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 13:

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన దుమాల రవి అనారోగ్యానికి గురై జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా గురువారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రదానకార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతిని కుటుంబానికి ఇల్లు కూడా లేకపోవడంతో శ్మశాన వాటికలోనే కర్మకఖండ జరిపారు. వారి పరిస్థితి చూచి చలించి ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేసి...పిల్లల విద్యకు ఎలాంటి అవసరం ఉన్న తోడుగా నిలుస్తానని హమీ ఇచ్చారు. వీరి వెంట మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్, మాజీ జడ్పిటిసి గోపి మాధవి, మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేశం, ఎలిగేటి అనిల్, మహితాపూర్ మాజీ ఎంపీటిసి గోపి రాజారెడ్డి, ఉప సర్పంచులు దొంగ ప్రణయ్, ఇద్దశీ సుధీర్, బుస గంగామల్లయ్య, అనుమల్ల రమ సత్యనారాయణ, నెమిళ్ల లత స్వామి, కొయ్యడి మహిపాల్, మండ రమేష్, జకిలేటి హరీష్ రావు, కడుతల లక్ష్మీనారాయణ, ఎనగంటి రవి, కొల్ల బుచ్చిరెడ్డి, వేణు గోపాల్ తదితరులున్నారు.

విద్యతోనే సామాజిక ఆర్థిక అసమానతలు తొలగుతాయి



రాయికల్-మీడియా టుడే -ఆగస్టు 13:

విద్యతోనే సామాజిక ఆర్థిక అసమానతలు తొలగుతాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం అల్లిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 3లక్షల 50వేలతో ప్రహరీ గోడ, 5లక్షలతో కిచెన్ షెడ్, 4లక్షలతో మరుగుదొడ్లకు, 6లక్షలతో సీసీ రోడ్డు, 4లక్షలతో అంగన్వాడి భవన మరమ్మత్తు పనులకు గురువారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. రాష్ట్ర స్థాయి యోగాసన, అథ్లెటిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం కిష్టంపేట మాజీ సర్పంచ్ తంగేళ్ళ రమేష్ తన తండ్రి స్మారకార్థం ఫ్రీజర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా లయన్స్ క్లబ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు చదువుతో పాటు సంస్కారం దేశ సంస్కృతి సంప్రదాయాలు నైతిక విలువల గురించి బోధించాలని సూచించారు. ప్రపంచంలో లయన్స్ రొటరీ క్లబ్ లు అత్యంత ప్రాచీన సంస్థలని అన్నారు. సామాజిక సేవ ద్వారా ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌతమి వెంకటేష్, ఆత్మ చైర్మన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ రాజలింగం, నాయకులు రవీందర్ రావు, వాసం ప్రసాద్, మచ్చ శేఖర్, రంజిత్, గంగాధర్, సుదర్శన్, మురళీ, ముఖీద్, సురేందర్ నాయక్, సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ పట్టణంలో

రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో మండలానికి చెందిన 57మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 18 లక్షల 60 వేల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అంద జేశారు. ఈ కార్యక్ర మంలో పట్టణ మండల ప్రజా ప్రతిని ధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భక్తితో భజనలు చేస్తూ.. పోలీసులకు అండగా గ్రామస్థులు

- ప్రజల భద్రతే లక్ష్యంగా భైంసా గ్రామీణ ఎస్సై సుప్రియ పెట్రోలింగ్

భైంసా ఆగస్టు 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

భైంసా గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామీణ పోలీస్‌స్టేషన్ ఎస్సై సుప్రియ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రత, సమస్యలను పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీసులు ఆయా ప్రాంతాలను సందర్శిస్తూ పరిస్థితులను పరిశీలిస్తున్నారు. భక్తి కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పోలీసుల సేవలను అభినందిస్తూ తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. “మేము ఉన్నాం.. మీకు అండగా ఉంటాం” అంటూ పోలీసులు ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సుప్రియ ప్రజలకు సూచించారు. ఎలాంటి సమస్య ఉన్నా పోలీసులను సంప్రదించవచ్చని, ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.పోలీసుల నిరంతర పెట్రోలింగ్‌తో గ్రామీణ ప్రాంతాల్లో భద్రతపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. పోలీసులకు గ్రామస్థులు సహకరిస్తూ శాంతియుత వాతావరణం కొనసాగేందుకు తమ వంతు బాధ్యతను



నిర్వర్తిస్తున్నారు. పోలీసులు--ప్రజల సమన్వయంతో గ్రామాల్లో శాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉండేలా చర్యలు కొనసాగుతున్నాయి.

మహిళా సాధికారతే లక్ష్యం: మల్లంపల్లిలో మహిళా సంఘాల మహాసభ

ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు

గ్రామాభివృద్ధిలో, కుటుంబ సంక్షేమంలో మహిళల పాత్ర అత్యంత కీలకం

సభలో తనిఖీ నివేదికను చదివి వినిపించిన సమన్వయకర్త మల్లాచారి



జేడి మల్లంపల్లి,ఆగస్టు 13 (మీడియా టుడే)

గ్రామాభివృద్ధిలోనూ, కుటుంబ సంక్షేమంలోనూ మహిళల పాత్ర అత్యంత కీలకమని మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు పేర్కొన్నారు. గురువారం మల్లంపల్లి రైతు వేదికలో నిర్వహించిన మహిళా సంఘాల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నాయకత్వంలో మహిళలను ఆర్థికంగా ముందుకు నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రజా పాలనలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల వారు వ్యాపార, ఉపాధి పనుల నిమిత్తం సులభంగా ప్రయాణించగలుగుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు, ఇందిరా మహిళా శక్తి ఉపహార శాలల ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మల్లంపల్లిలో గ్రామ సమైక్య భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, మహిళల భద్రత, ఉపాధి అవకాశాలు మరియు సంఘాల నిర్వహణకు గ్రామపంచాయతీ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సమైక్య సమన్వయకర్త మల్లాచారి తనిఖీ నివేదికను చదివి సంఘాల సభ్యులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల మహిళ అధ్యక్షురాలు కుసుమ సునీత, సమన్వయకర్త మల్లాచారి, సహాయకులు కల్పన, శారద, రజిత, కవిత, వాణి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్, క్షేత్ర స్థాయి అధికారి మరియు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అక్రమంగాతరలిస్తున్న పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్న నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి


నేలకొండపల్లి ఆగస్టు 13 మీడియా టుడే ప్రతినిధి


గురువారం ఉదయం నేలకొండపల్లి ఎస్సై శ్రీనివాసరెడ్డి వాహనాలను తనిఖీ చేస్తుండగా. సఫారీ వాహనంలో అక్రమంగా పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు.ఈ వాహనంలో దాదాపు 26 సంచుల్లో బియ్యం ఉన్నాయి.వాటిని కాట వేయగా దాదాపు13క్వింటాళ్ల బియ్యం ఉన్నట్టు గుర్తించారు.వాటిని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించి సఫారీ వాహనాన్ని పిడిఎఫ్ బియ్యాన్ని సీజ్ చేసి అక్రమంగా తరలిస్తున్న రాయి గూడెం గ్రామానికి చెందిన సురేష్ గాగుర్తించిఅతనిపైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరెడ్డి చెప్పారు.



ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా కళాకారులు తమ కళను వినియోగించాలి

శికిలం కుమారస్వామి





ఆలేరు ఆర్సీ, ఆగస్టు13/మీడియా టుడే:

కళాకారులు తమ ఆట పాటను ప్రజా జీవితాలు మార్చడం కోసం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించడం కోసం ఉపయోగించాలని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు శికిలం కుమార స్వామి అన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా శిక్షణ తరగతులు యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెంలో జరిగాయి. తరగతులు ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన ఆ సంస్థ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అరుణోదయ నాగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం శికిలం కుమారస్వామి మాట్లాడుతూ కళ కేవలం వినోదం కోసం కాకుండా ప్రజల జీవితాలను,వారి సమస్యలను ప్రతిబింబించేలా ఉండాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, దోపిడీ, వివక్షకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కళలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. “కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం” అనే లక్ష్యంతో కళాకారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో కళాకారులు మమేకమై,పాటలు,నాటకాలు, నృత్యాలు ,ఇతర ప్రజా కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితులను కళారూపాల్లో ప్రతిబింబిస్తూ ప్రజల సమస్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కళాకారులను ప్రోత్సహించి, వారికి అవసరమైన శిక్షణ అందించడం ద్వారా ప్రజా కళా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల్లో పాటలు, నాటకాలు,నృత్యాలు, డప్పు తదితర ప్రజా కళారూపాలపై శిక్షణ ఇచ్చారు. కళారూపాల ప్రదర్శనలో పాటల ఎంపిక,భావవ్యక్తీకరణ, బృంద సమన్వయం, ప్రజలను ఆకట్టుకునే విధానాలపై శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్దులు, ధర్మారెడ్డి గూడెం సర్పంచి కొల్లూరి రాజయ్య, అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, పద్మ సుదర్శన్, మామిడాల బాలమల్లేశ్, ఆర్.ఉదయ్, మేకల వెంకటేష్,పాకాల నరేష్, శికిలం వెంకటేష్,తమ్మడి రమేష్,అంజయ్య, చిరబోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి,సరితా, బర్మా బాబు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103